## యువత పరిశ్రమల స్థాపన కై ముందుకు రావాలి

● ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త రావాలి. ● ఆలోచనతో రండి చేయూతనందిస్తాం ● ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి ● ఒక అడుగు ముందుకు వస్తే.. చేయూతనందించి.. పరిశ్రమ స్థాపనకు తోడ్పాటు అందిస్తాం.. ● కోనసీమ స్టార్టప్ సమ్మిట్ సదస్సులో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్






**రామచంద్రపురం,జూన్ 10 (వార్తాప్రభ) :** యువత పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని, అందుకు అవసరమైన ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు సద్విని చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురంలోని విజయ్ ఫంక్షన్ హాల్ లో కోనసీమ స్టార్టప్ సమ్మిట్ పేరుతో జరిగిన స్కిల్ డెవలప్మెంట్, పరిశ్రమల స్థాపనపై జరిగిన అవగాహన సమావేశంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. ఎమ్మెస్ ఎంఈ ల ద్వారా పరిశ్రమలు ప్రారంభించాలనే ఆలోచన ఉండి ఒక్క అడుగు ముందుకు వస్తే.. పూర్తి సహకారం అందించి పరిశ్రమలు స్థాపించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మహిళ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ఏడాదికి లక్ష 75 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎలాంటి హామీ లేని రుణాలు లక్ష రూపాయల నుంచి కోటి రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. రామచంద్రపురం నియోజవర్గంతో పాటు కోనసీమ జిల్లా పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన పరిస్థితులు మెండుగా ఉన్నాయని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా మారాలని పిలుపునిచ్చారు. సీడాప్, ఎమ్మెస్ ఎం ఈ, ఫుడ్ ప్రాసెసింగ్ ల ద్వారా సూచనలు, సలహాలు అందించి, బ్యాంకు రుణ సదుపాయం పొందే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అందజేస్తున్న ప్రత్యేక రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెస్ ఎం ఇ రాష్ట్ర చైర్మన్ శివ శంకర్ మాట్లాడుతూ రానున్న 2030 నాటికి ప్రతి ఇంట్లో పారిశ్రామిక ఉండాలన్నది ప్రభుత్వ ఆశయమన్నారు. యువత వినూత్నంగా ఆలోచించి, జీవితంలో ఉన్నతంగా స్థిర పడేందుకు కృషి చేయాలన్నారు. సాధించగలననే పట్టుదల, ఆసక్తి ఉంటే అనుకున్నది సాధించగలరని ప్రోత్సహించారు. కోనసీమ జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగాన్ని నిర్మించాలనే పట్టుదలతో మంత్రి సుభాష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఫ్లిప్ కార్ట్ కంపెనీ డైరెక్టర్ డిప్పి వంకాని ( ముంబై) మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతమని, ఇక్కడ తయారుచేసిన ప్రొడక్ట్స్ ఫ్లిప్కార్ట్ ద్వారా అమ్మకాలు చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్లిప్కార్ట్ లో సుమారు 6 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని, మీరు తయారు చేసిన ప్రోడక్ట్ మీరే స్వయంగా అమ్ముకునేలా వెసులుబాటు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలననే తపనతో మంత్రి సుభాష్ తమ ఫ్లిప్కార్ట్ కంపెనీను కోనసీమ సమ్మిట్ కు ఆహ్వానించారని తెలిపారు. అనంతరం కోనసీమ సమ్మిట్ పై రూపొందించిన బ్రోచర్ను మంత్రి సుభాష్, ఎమ్మెస్ ఎంఈ చైర్మన్ శివశంకర్, వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఉత్సాహవంతులైన యువకులు మహిళలు సమ సందేహాలను సమావేశంలో ప్రస్తావించగా, సంబంధిత జిల్లా అధికారులు వారి సమస్యలను నివృత్తి చేశారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం గారు, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జోనల్ మేనేజర్ మారుతి, సీడప్ జేడియం కిరణ్, పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ, ఎడి హ్యాండ్లూమ్స్ పెద్దిరాజు, లీడ్ బ్యాంకు మేనేజర్, మత్స్యశాఖ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అధికారులు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ప్రసంగి ఆదినారాయణ, చిక్కాల దొరబాబు, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున యువతీ యువకులు హాజరయ్యారు.

## జీజీహెచ్ లో స్వచ్ఛంద రక్తదానం




**కాకినాడ,జూన్ 10 (వార్తాప్రభ) :** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రంగరాయ వైద్య విద్యార్థులు స్వచ్ఛంద రక్తదానం చేశారు.జీజీహెచ్ సర్జికల్ సెమినార్ హాలులో జరిగిన కార్యక్రమంలో సుమారు 58మంది వైద్య విద్యార్థులు రక్తదానం చేశారు.జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి వైద్య విద్యార్థులతో వివక్షత లేకుండా రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఆర్ఎమ్సీ ప్రిన్సిపాల్ డా.విష్ణువర్ధన్,అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డా.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఉమామహేశ్వరరావు,జీజీహెచ్ బ్లడ్ సెంటర్ ముఖ్య అధికారిణి డా.రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాధ భాధితుడికి "మానవ హక్కుల సంఘం నేత గంజా కృష్ణ మోహన్" ఆపన్న హస్తం..



**తిరువూరు,జూన్ 10 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం లోని లక్ష్మీ పురం హరిజన వాడలో గత ఆదివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం ఇంట్లో నివసిస్తున్న వృద్ధుడు బాలమర్తి పెద్ద రాములు తృటి లో తప్పిన ప్రమాదం. మంటలు ఎగిసి పడుతుండటంతో కేకలు వేస్తూ ఇంట్లోంచి పాక్కుంటూ బయటకు వచ్చి ప్రాణాలు దక్కించుకున్న భాధితుడు పెద్ద రాములు. అగ్ని ప్రమాదం లో పూరి గుడిసె తో సహా కట్టు కున్న బట్టలు మినగా ఇంట్లోని వినిమయ వస్తువులు మొత్తం అగ్నికి అహుతి అయిన దైన్యం. చుట్టు ప్రక్కల వారు వచ్చి మంటలను ఆర్పి భాధిత వృద్ధుడికి ఆశ్రయం కల్పించి తిరువూరు లో ఉంటున్న కుమార్తె బుడుపుల రాజేశ్వరి కి సమాచారం అందించిన వైనం. విషయం తెలిసి మానవత్వం తో స్పందించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు మరియు కాంగ్రెస్ నేత గంజా కృష్ణ మోహన్.... మానవ సేవ - మాధవ సేవ అన్న మదర్ థెరిస్సా స్ఫూర్తి తో ఈ రోజు ఉదయం భాధితుడికి నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, బట్టలు అందచేసి ధాత్రుత్వం చాటారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు, బొడ్డు ప్రకాశరావు, గంధం శ్రీనివాసరావు, చిన్నంశెట్టి నాగేశ్వర రావు పాల్గొన్నారు. పూరిగుడిసెలో నివాసం, వృద్ధాప్యం కారణంగా లేవలేని స్థితి, ఊహించని అగ్ని ప్రమాదం, ప్రాణాలు అరచేతి లో పెట్టుకుని పాక్కుంటూ బయట పడ్డ వృద్ధ బాధితుడి పరిస్థితిని ఊహించుకుంటేనే ఒళ్ళు జలదరిస్తుంది. అయితే ప్రమాదం జరిగి రోజున్నర గడిసినా అధికార, ప్రతి పక్ష నేతలు ఇటు వైపు కన్నెత్తి చూడ లేదని భాధిత కుటుంబ సభ్యులు ఆవేదన. ఇప్పటి కైనా మానవతా వాదులు నిరాశ్రయుడిగా మిగిలిన ఆ వృద్ధ భాధితుడికి చేత నైనంత సహాయం చేసి మానవత్వం చూపాలని భాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.

## దేశభక్తికి నిదర్శనం... ప్రతిజ్ఞ




**తిరువూరు,జూన్ 10 (వార్తాప్రభ) :** ప్రతిజ్ఞ ఉద్దేశాలను అవగాహన చేసుకుంటే ప్రజాస్వామ్య విలువలను, జాతీయ సమైక్యతను, భిన్నత్వంలోని ఏకత్వంను బాల్యం నుంచే కాపాడుకోవచ్చని, మనమంతా భారతీయులమని ఘనంగా ఎలుగెత్తి చాటటానికి భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు...ప్రతిజ్ఞ ఒకటి చాలని, జాతీయ భావం, దేశభక్తి భావన, నైతిక విలువలు అభివృద్ధి చెందటానికి ప్రతిజ్ఞ ఎంతగానో దోహదం చేస్తుందని తిరువూరు రచయితల సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఉయ్యూరు అనసూయ అన్నారు. అరసం కృష్ణా జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్ అన్నారు. మంగళవారం భారతదేశ జాతీయ ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు 109వ జయంతి సందర్భంగా కవయిత్రి వజ్రాల ఇందిర గృహం లో ఏర్పాటు చేసిన జయంతి సభలో ఆమె తొలుత సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అరసం జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్ ప్రసంగిస్తూ ప్రతిజ్ఞ మొదట 1962లో తెలుగులో రాయబడి తర్వాత అన్ని భారతీయ భాషల్లోకి అనువాదం చేయబడిందని దేశవ్యాప్తంగా విద్యార్థులందరూ ఆలపించడం తెలుగు వారందరికీ గర్వకారణం అని, నిండైన దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం ప్రతిజ్ఞ అన్నారు.

## వి వి ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థినికి షైనింగ్ స్టార్స్ అవార్డు




**మైలవరం,జూన్ 10 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని వేములూరు వెంకటరత్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియేట్ ఒకేషనల్ కోర్స్ వొఎఎస్ (OAS) చదివిన బాణావతు భావన షైనింగ్ స్టార్స్ అవార్డ్ (ప్రతిభా పురస్కారం) అందుకుంది.ఈ నెల 9వ తేదీ సోమవారం విజయుడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభత్వంచే నిర్వహించబడిన షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమర్ యదవ్,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశచేతులు మీదుగా భావన ఈ అవార్డు అందుకున్నారు.ఇంటర్మిడియేట్ ఒకేషనల్ కోర్స్ వొఎఎస్ (OAS) ఫైనల్ పరీక్షా ఫలితాలలో భావన 1000 మార్కులకు గాను 953 సాధించి ఎస్టీ కాటగిరిలో ఈ అవార్డుకు ఎంపికై ప్రశంసాపత్రం,మెడల్, రూ. 20 వేల విలువగల చెక్ ని బహుమతిగా అందుకోవడం. విశేషం. ప్రతిభా పురస్కార్ అవార్డు అందుకున్న విద్యార్థిని భావన ను కళాశాల ప్రిన్సిపాల్ సొంగా సరళ కుమారి, కళాశాల సిబ్బంది అభినందించారు.

## అరవింద్ ఔదార్యం..

● తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఇరవై మంది చిన్నారులకు రక్తదానం





**కాకినాడ,జూన్ 10 (వార్తాప్రభ) :** కాకినాడ కేంద్రంగా గత నలభై సంవత్సరాలుగా, రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే విద్యార్థులకు ఆంగ్లం బోధిస్తూ,ఆంగ్లంతో పాటుగా,సమయపాలన, వ్యక్తిత్వ వికాశం నేర్పుతూ, ఎప్పటికప్పుడు ఈ పోటీ ప్రపంచంలో నిలబగలిగేలా సైంటిస్టులుగా, వైద్యులుగా, న్యాయవాదులుగా, పోలీసు అధికారులుగా ఇంకా ఎన్నో ఉన్నత మైన వృత్తి,ఉద్యోగాలలో స్థిరపడేలా తీర్చి దిద్దిన అరవింద్ మాస్టారు పిలుపు మేరకు, ప్రతి వారం రెండు సార్లు రక్తం ఎక్కించవలసిన తలసేమియా చిన్నారులు ఇరవైమంది ఉండగా, అటువంటి చిన్నారులకు, ప్రతి ముడు నెలలకు అరవింద్ మాస్టారు విద్యార్థులు రక్తదానం చేసే ప్రక్రియలో ప్రస్తుత బ్యాచ్ నుండి కూడా ఇరవైమంది రక్తదానం చేసారు. ఈ సందర్భంగా అరవింద్ మాస్టారు మాట్లాడుతూ, మృత్యువుతో పోరాడుతున్న తలసేమియా చిన్నారులకు తన పిలుపు మేరకు విద్యార్థులు మంచి మనసుతో ప్రతి మూడు నెలలకు రక్తదానం చేయడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తుందని, ఈ సహాయం ఒక చిన్నారి ప్రాణం నిలుపుతుందని,కావున ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలనీ పిలుపునిచ్చారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ పిల్లలపై ఎంతో ప్రభావం చూపుతుందని,కావున పిల్లలని సెల్ ఫోన్ కి దూరంగా ఉంచాలని తెలియజేసారు, ఇందుకు నాందిగా అయన ట్యూషన్ నుండే మొబైల్ రహిత వారాలు మొదలు పెడుతునానని,తన ట్యూషన్ కి ఇంగ్లీష్ నేర్చుకోవడానికి వచ్చే విద్యార్థులు ఇకపై వారితో పాటు సెల్ ఫోన్ తీసుకురాకుండా చర్యలు తీసుకోబోతున్నట్టు తెలియజేసారు.ఆయన చివరిగా మాట్లాడుతూ క్రమశిక్షణ,మంచి సంకల్పం,ఉన్నతమైన మానవతా విలువలు యువతకు ముఖ్యంగా ఉండాలని సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామారావు, అడ్వకేట్ లక్ష్మి గణేష్, ఉప్పిటి బాలరాజు, స్వాతి,రజిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అమ్మిశెట్టి ప్రతాప్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

**హనుమాన్ జంక్షన్,జూన్ 10 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలో కోపరేటివ్ బ్యాంక్ నందు రాణావెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శ్రీ అమ్మిశెట్టి ప్రతాప్ పుట్టినరోజు సందర్భంగా రామా ఫలం, లక్ష్మణ ఫలం, నిమ్మ, నారింజ మొక్కలు రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ రిజిస్టర్ కో-ఆపరేటివ్ బ్యాంక్ గుడివాడ జాస్తి నాగభూషణం విచ్చేశారు. నాగభూషణం మాట్లాడుతూ మా కోపరేటివ్ బ్యాంకు నందు అందరూ మొక్కలు నాటడం వల్ల కొంత వేడి తగ్గుతుంది అని అందరూ మొక్కలు నాటాలి అని కోరారు. రాణా వెల్ఫేర్ సొసైటీ వారిని మెచ్చుకుంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కానుమోలు కోపరేటివ్ బ్యాంక్ సీఈవో వడ్డీ సుమన్,




రానా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శ్రీ సుంకర సాంబశివ రాయల్, హనుమాన్ జంక్షన్ జనసేన పార్టీ నాయకులు రామినేని రామకృష్ణ ,చింత ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఉత్సవాలలో అంకెం వారి ఆడపడుచులదే ప్రముఖ పాత్ర





**పెడన,జూన్ 10 (వార్తాప్రభ) :** పెడన మండలం దావోజిపాలెం గ్రామంలో 11 రోజులపాటు జరిగిన శ్రీ విజయ అమలేశ్వరీ దేవి అమ్మవారి ఉత్సవాలలో అంకెం వారి ఆడపడుచులు కోడళ్ళు ప్రముఖ పాత్ర పోషించారు.మేళ తాళాలు డప్పు వాయిద్యాలకు అనుగుణంగా వీరు డాన్స్ చేసారు. వయసులతో తారతమ్యం లేకుండా అందరూ రంగులు పూసుకొని నృత్యాలు చేశారు విదేశాలలో ఉన్న వారు వచ్చి సైతం ఈ సంబరాలలో పాలుపంచుకున్నారు. ఈ జాతర మహోత్సవంలో అన్ని విషయాలలోనూ మహిళలదే కీలక పాత్రగా ఉంది. ఈ సంబరాలలో తాము బాగా ఎంజాయ్ చేశామని అమెరికా నుంచి వచ్చిన ఈడే గాయత్రి అన్నారు. తాను పుట్టి ఊహ తెలిసిన తర్వాత 5 సంబరాలు జరిగాయని అన్నారు. అమెరికా నుంచి మూడు సంబరాలకు హాజరయ్యానని తెలిపారు. ఉత్సవాలు విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 13న షేక్ రషీదా తల్లి షేక్ మక్బూల్ జాన్ సంస్కరణ సభ



**మచిలీపట్నం,జూన్ 10 (వార్తాప్రభ) :** కువైట్ లో ఉద్యోగం చేస్తున్న ఉమెన్స్ డ్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ రషీదా మాతృమూర్తి షేక్ మక్బూల్ జాన్ గత నెల మే 7వ తేదీన స్వస్థలమైన తిరుపతి జిల్లా గూడూరులో గుండెపోటుతో మృతి చెందారు. తల్లి మరణ వార్త తెలియడంతో రషీదా కువైట్ నుంచి తన ఇద్దరు పిల్లలతో గూడూరు వచ్చి స్వయంగా అంత్యక్రియలు జరిపించారు. ఈ విషయం తెలియడంతో పలువురు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగులు, బంధువులు, ఉమెన్స్ డ్రైవ్ సభ్యులు స్వయంగా రషీదాను పరామర్శించి ధైర్యం చెప్పారు. కాకా ఈనెల 13న శుక్రవారం గూడూరు లోని ఆమె స్వగృహం నందు షేక్ మక్బూల్ జాన్ సంస్మరణ సభ సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు జరుగుతుందని రషీదా తెలిపారు. సంస్మరణ సభ అనంతరం విందు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సంస్మరణ సభ షాదీ మంజిల్, దర్గా వీధి, గూడూరు లో జరుగుతుంది. తన తల్లి ఆత్మ శాంతి కోసం జరుగుతున్న ఈ సభకు బంధువులు, సన్నిహితులు, సభ్యులు విచ్చేయవలసిందిగా కుటుంబ సభ్యులు షేక్ రషీదా, షేక్ అన్వర్, అమిత్, ఆశిష్, వసీంలు కోరారు

## నారాయణ స్కూల్ విద్యార్థి కి షైనింగ్ స్టార్స్ అవార్డ్



**మైలవరం,జూన్ 10 (వార్తాప్రభ) :** స్థానిక నారాయణ హై స్కూల్ విద్యార్థి వై.దివ్య షైనింగ్ స్టార్స్ అవార్డ్ అందుకున్నారు. పదవ తరగతి,ఇంటర్ మీడియేట్ %-%2025 పరీక్ష ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనపరచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 9వ తేదీ సోమవారం జరిగింది.మైలవరం నారాయణ స్కూల్ లో టెన్త్ లో మొదటి ర్యాంకు సాధించిన దివ్య సాయి అతిధుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెడల్,రూ. 20 వేల విలువ గల చెక్ ను అందుకుంది.ఈ సందర్భంగా నారాయణ స్కూల్ ఎ.జి.యమ్ హరీష్ , క్లస్టర్ ప్రిన్సిపల్ శివకుమార్, ప్రిన్సిపాల్ రత్నకుమారి, హైస్కూల్ డీన్ శ్యామ్సన్ విద్యార్థిని దివ్య సాయి ని అభినందించారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జూన్ 14 తర్వాత నిర్వాదిక సమ్మెను జయప్రదం చేయండి సిఐటియు



**తిరువూరు,జూన్ 10 (వార్తాప్రభ) :** తిరువూరు ఇంజనీరింగ్ కార్మికులు నాన్ పి ఎస్ సి కార్మికులు జూన్ 14 తర్వాత నిర్వాదిక సమ్మెకు కింది డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెకు వెళుతున్నామని తిరువూరు మున్సిపల్ కమిషనర్ లోవరాజు గారికి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది డిమాండ్స్.. ఇంజనీరింగ్ కార్మికులకు జీఓ నెంబర్ 36 ప్రకారం రూ 21000/- మరియు రూ. 24500/- లు జీతాలు చెల్లించాలి షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలి వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 75000/- , ఎక్స్ గ్రేషియో రూ. 7 లక్షలు, దహన సంస్కారాలకురూ. 20000/ జీఓలు జారీ చేయాలి. రిటైర్మెంట్ అయిన, చనిపోయిన, అనారోగ్యం పాలైన వారి స్థానంలో వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలి ఆప్కాస్ రద్దు చేస్తే ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలి సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ అమలు చేయాలి చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలి , కిట్లు , భద్రతా సౌకర్యాలు సకాలంలో అందించాలి 10/6/2025 మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరావు ఇంజనీరింగ్ కార్మికుల నాయకులు వాసు కందుల శ్రీను రవి నారాయణ మస్తాన్ కలాం సుజాత పావని మరియు నాన్పిఎస్సి వర్కర్లు పాల్గొన్నారు

## కేడిసిసి గూడూరు బ్రాంచ్ లో గృహ తనఖా రుణాల పరిమితి రూ.40 లక్షలకు పెంపు

● ఫలించిన మాజీ డైరెక్టర్ తలుపుల కృషి



**పెడన,జూన్ 10 (వార్తాప్రభ) :** కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (కెడీసీసీ )ద్వారా అందించే తనఖా గృహరుణాల పరిమితిని 40 లక్షలకు పెంచుతూ సీఈవో శ్యామ్ మనోహర్ ఉత్తర్వులు జారీచేశారు. పెడన నియోజకవర్గం గూడూరు గ్రామ పరిధిలో ఇప్పటివరకు తనఖా గృహ రుణాల పరిమితి రూ.10 లక్షలు మాత్రమే ఉంది. విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న గూడూరులో ప్రస్తుతం భూముల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అయినప్పటికీ కేడిసిసి బ్యాంకు మాత్రం రూ. పది లక్షలు పరిమితికి లోబడి మాత్రమే తనఖా రుణాలు ఇస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో కేడిసిసి బ్యాంక్ పూర్వ డైరెక్టర్ తలుపుల వెంకటకృష్ణారావు తనఖా గృహ రుణాల పరిమితిని పెంచాలంటూ సీఈఓకు లేఖ రాశారు దీనిపై స్పందించిన సీఈఓ జూన్ 10 నుంచి తీసుకునే గృహ తనకారణాల పరిమితిని రూ.40 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. కేడీసీసీ బ్యాంకు నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రుణ పరిమితి పెంపుకు ప్రత్యేక చొరవ తీసుకున్న కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ జనసేన నాయకుడు తలుపుల వెంకట కృష్ణారావును అభినందిస్తున్నారు.

## ఐదు గుళ్లపల్లిలో కిశోరి బాలబాలికల సమావేశం



**పెడన,జూన్ 10 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం ఐదు గుళ్లపల్లి గ్రామంలో కిశోరీ బాలికల తల్లిదండ్రుల సమావేశం బుధవారం జరిగింది. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగాకిశోరి బాలికల కోసం సమ్మర్ క్యాంపెయిన్లు నిర్వహించారు. బాలల వికాసం బాల్య వివాహాల నిరోధం బాలిక విద్య తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పోషకాహారం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి అంగన్వాడీ టీచర్లు బాల బాలికలు పాల్గొన్నారు.

## యనమదల వెంకయ్య రావు నీ పరామర్శించిన యార్లగడ్డ



**హనుమాన్ జంక్షన్,జూన్ 10 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం, మల్లవల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమదల వెంకయ్య రావు ఇటీవల అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఈరోజు సాయంత్రం ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు మల్లవల్లిలోని యనమదల వెంకయ్య రావు స్వగృహం వద్ద వారిని కలిసి పరామర్శించారు.

## జవహర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ పరిధి లో అమ్మ మాట... అంగన్వాడీ బాట ర్యాలీ




**జవహర్ నగర్, జూన్ 11:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ అంగన్వాడీ స్కూల్ లో మంగళవారం రోజు అమ్మ మాట అంగన్వాడీ బాట చిన్నారులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. మేడ్చల్ జిల్లా అల్వాల్ ప్రాజెక్టు అధికారిని స్వాతి మాట్లాడుతు మూడు నుండి ఆరు సంవత్సరాల ప్రతి ఒక్క చిన్నారులను అంగన్వాడీ స్కూల్ లో చేర్పించాలనీ చిన్ననాటి నుంచే విద్యా బోధనలు అందించాలనీ అంగన్వాడీ సేవలను ఉపయోగించుకొని పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కాలనీ ప్రజలకు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ధనలక్ష్మి, టిచర్ మునిష, ఆయా మరియు మహిళా కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ మైనారిటీ సెల్ తొర్రూరు మండలం అధ్యక్షులుగా షేక్ హైమద్ పాషా

***నియమగానికి కృషి చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి కి కృతజ్ఞతలు***





**తొర్రూరు జూన్ 10(వార్తా ప్రభ)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొర్రూరు మండల మైనారిటీ సెల్ అధ్యక్షులుగా హరిపిరాల గ్రామానికి చెందిన షేక్ అహ్మద్ పాషా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి సహకారంతో మైనారిటీ విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ అహ్మద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా హైమాద్ పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మరియు కాంగ్రెస్ పార్టీకి ఏడు సంవత్సరాల నుండి ఎంతో నమ్మకంగా పార్టీని బలోపేతం చేయడంలో తను కృషి చేశానని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని కాపాడుకునేందుకు తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. ఈ బాధ్యతను అప్పజెప్పినటువంటి జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ఎంతగానో రుణపడి ఉంటానని తెలిపారు.

## తెలంగాణ పీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా బండి రమేష్ నియామకం

**శుభాకాంక్షలు తెలిపిన.యువ నేత గాదె శివ చౌదరి.**



**కూకట్ పల్లిజూన్ 10,(వార్తాప్రభ)** కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా వ్యవహరిస్తూ పార్టీ పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన బండి రమేష్‌కు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) వైస్ ప్రెసిడెంట్ పదవి లభించడం పట్ల కూకట్ పల్లి యువ కాంగ్రెస్ నేత గాదె శివ చౌదరి హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగిన బండి రమేష్‌కు ఈ పదవి రావడం నియోజకవర్గానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. గత కొంతకాలంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో స్తబ్దంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి బండి రమేష్ నాయకత్వంలో మళ్లీ ప్రాణం పోసి, పూర్వ వైభవాన్ని తెచ్చారని అభినందించారు. ప్రజల సమస్యలను పాదయాత్రల ద్వారా గుర్తించి వాటిని పరిష్కరించడంలో బండి రమేష్ ముందున్నారని అందుకే ప్రజల మన్ననలు ఆయనకి అభినందనలుగా మారాయని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగానే పీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి వచ్చిందన్నారు. బండి రమేష్‌కు నియోజకవర్గం లోని కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో శుభాకాంక్షలు తెలుపుతున్నారని, ఈ పదవితో మరింత గా నియోజకవర్గంలోని ప్రజల అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమరావతిపై అనుచిత వ్యాఖ్యలపై నిరసన తెలిపిన మహిళలు...



**కృత్తివెన్ను జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతి ప్రాంత మహిళలను కృష్ణంరాజు అనే వ్యక్తితో నీచంగా మాట్లాడించిన జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు పై చర్యలు తీసుకోవాలని బంటుమిల్లి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగు మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సాక్షి మీడియాను మూసివేయాలని, నినాదాలు చేస్తూ సాక్షి పత్రికను తగలబెట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి దాసరి కరుణ జ్యోతి మాట్లాడుతూ అమరావతి ప్రాంత మహిళలను ఇష్టం రాజు అనే వ్యక్తితో నీచంగా మాట్లాడించిన జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు పై చర్యలు తీసుకోవాలని, సాక్షి ఛానల్ అధినేత భారతి ఒక మహిళ అని మర్చిపోయి చాటి మహిళలను ఇలా మాటలు అనిపిస్తారా! అంటూ ఆమె ప్రశ్నించారు. . సాక్షి ఛానల్ నడుపుతున్నటువంటి వైయస్ భారతి అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూనపు రెడ్డి వీరబాబు, బొర్రా కాశి, గౌరిశెట్టి నాగరాజు, రేవు గోపాలకృష్ణ, రేవు శ్రీనివాసరావు నూర్, బాజాన్, నజీర్, కరుణ జ్యోతి, నారగాని శ్రీదేవి, జరీనా, రహీమ్ తున్నిసా, ఆకునూరి జయలక్ష్మి, అంగటి లక్ష్మి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.

# హైదరాబాద్ కోసం మెగా మాస్టర్ ప్లాన్

- త్వరలో పట్టాలెక్కనున్న ప్రాజెక్ట్
- 2050 మెగా మాస్టర్‌ప్లాన్ రూపకల్పన దిశగా అడుగులు
- త్వరలోనే కన్సల్టెన్సీలకు హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్



**హైదరాబాద్ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ మహానగరానికి సంబంధించి వచ్చే 30 ఏళ్ల కాలానికి సంబంధించిన హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో మెగా మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. ఇందులో కీలకమైన మూడు అంశాలపై హెచ్‌ఎండీఏ దృష్టి సారించనుంది. కన్సల్టెన్సీల ఎంపిక కోసం ఈ నెలలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ మేరకు గ్లోబల్ స్థాయిలో పేరున్న సంస్థలకు ఈ బాధ్యతలు అప్పగించనున్నారు. ఇప్పటికే మాస్టర్ప్లాన్లో ముఖ్యమైన కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్, ఎకనమిక్ డెవలప్మెంట్ ప్లాన్, గ్రీన్ బ్లూ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్పై అధ్యయనాలు జరుగుతున్నాయి. త్వరలో ఇందుకు సంబంధించి నివేదికలు అందనున్నాయి. వీటి ఆధారంగానే ప్రధాన మెగా మాస్టర్ప్లాన్కు హెచ్‌ఎండీఏ శ్రీకారం చుట్టనుంది. హెచ్‌ఎండీఏ ముమ్మర కసరత్తు : వచ్చే 25ఏళ్ల హైదరాబాద్ మహానగర అవసరాలను దృష్టిలో ఉంచుకొని బృహత్తర ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)–2025కు హెచ్‌ఎండీఏ ముమ్మర కసరత్తు చేస్తోంది. 3–4 నెలల్లో ముసాయిదా విడుదలకు సన్నహాలు చేస్తోంది. అనంతరం ఆయా జిల్లాల మండల స్థాయిల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించనున్నారు. ఈ ప్రక్రియ దాదాపు మూడు నెలల పాటు జరిగే అవకాశముంది. ముసాయిదా మాస్టర్‌ప్లాన్‌లో మార్పులు, చేర్పుల పరిశీలించిన తర్వాత పూర్తి మాస్టర్‌ప్లాన్‌ను ఆమోదిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఈ సంవత్సరం చివరి నుంచి కొత్త మాస్టర్ ప్లాన్ అమల్లోకి వచ్చే అవకాశముంది. ప్రస్తుత రోజుల్లో వేగంగా పట్టణీకరణ జరుగుతోంది. చాలాచోట్ల ఎలాంటి ప్రణాళిక లేకుండా భవిష్యత్తులో ప్రజావసరాలకు అసలు భూమి లేకుండా పెద్ద పెద్ద నిర్మాణాలు వస్తున్నాయి. నగరాల మాటున మురికివాడలు వేగంగా రూపాంతరం చెందుతున్నాయి. ఇలాంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం కల్పించేందుకు పట్టణ ప్రణాళికలో తెలంగాణ సర్కారు మార్పులు చేయడానికి యోచిస్తోంది. మహానగరంలో రానున్న కాలంలో ప్రజా రవాణా పరిస్థితి తెలుసుకోవడానికి సీఎంపీ ద్వారా అధ్యయనం చేస్తున్నారు. ఈడీపీలో ఉపాధి అవకాశాలు, ప్రజల ఆదాయ మార్గాలను తెలుసుకుంటున్నారు. నగరంలో నీటి వనరులు, చెరువులు, అడవుల రక్షణ తదితర వాటిపై జీబీఈపీ ద్వారా అధ్యయనం చేస్తున్నారు. వీటి ఆధారంగా ప్రధాన మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కార్యాచరణ షురూ చేయనున్నారు. ప్రస్తుతానికి మహానగరంలో ఐదు రకాల మాస్టర్ప్లాన్లు అందుబాటులో ఉండగా వీటిని మెగా మాస్టర్ప్లాన్లో మిళితం చేసి ఒకటే అందుబాటులోకి రానుంది. ఈ మేరకు 3 అంశాలపై కన్సల్టెన్సీలు అధ్యయనం చేసి నివేదిక రూపొందించనున్నాయి. ఇందుకు సంబంధించిన ముసాయిదాను రూపొందించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేయనున్నారు. అనంతరం పూర్తిస్థాయి మాస్టర్ప్లాన్ను ప్రకటించనున్నారు.అమరావతి సీఆర్‌డీఏలో మోడళ్ల పరిశీలన : ఛత్తీస్‌గఢ్‌లోని నయా రాయపూర్, గుజరాత్, ఏపీ రాజధాని అమరావతి సీఆర్‌డీఏలోని మోడళ్లను అధికారులు పరిశీలించనున్నారు. ఎల్‌ఏడీపీలో భాగంగా రైతులు లేదా అసైనీలు, ప్రైవేటు భూములు, ఇతర ప్రభుత్వ భూముల్లో పక్కాగా లేఅవుట్లు అభివృద్ధి చేయనున్నారు. ఇందులో 60 శాతం భూమి ఇచ్చిన వారికి పోను మిగతా 40 శాతంలో అన్ని రకాల కనీస మౌలిక వసతులు కల్పించనున్నారు. ప్రస్తుత ల్యాండ్ పూలింగ్ యాక్టులో స్కూళ్లు, ఆసుపత్రులు, విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు, యూనివర్సిటీలు ఇలాంటి వాటికి ప్రత్యేకంగా భూ కేటాయింపులు లేవు. 10 శాతం ప్రజా అవసరాలకు ఇచ్చిన భూమిలోనే వీటిని వినియోగించుకోవాల్సి ఉంటుంది. మెగా మాస్టర్‌ప్లాన్ వచ్చే ఏడాది(2026)కి సాకారం కానుంది. ల్యాండ్ యూజ్ సర్టిఫికెట్లను కూడా ఆన్‌లైన్‌లో జారీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు 16 రేడియల్ రోడ్లు ఉన్నాయి. భవిష్యత్తులో రానున్న ఆర్‌ఆర్‌ఆర్ వరకు ఓఆర్‌ఆర్ నుంచి 12 రేడియల్ రోడ్లకు ప్లాన్ రూపొందిస్తున్నారు. భవన నిర్మాణాలు, లేఅవుట్ల పర్మిషన్ల కోసం తెచ్చిన బిల్డ్ నౌ వెబ్సైట్లో పలు సమస్యలు ఉన్నాయి. వాటిని క్రమంగా పరిష్కరిస్తున్నారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి అటు శామీర్‌పేట్, ఇటు డెయిరీ ఫాం వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి.

**మాస్టర్ ప్లాన్కు సంబంధించిన నివేదికలు :** ఈ మాస్టర్ప్లాన్ ప్రకారం హెచ్‌ఎండీఏ పరిధి 10,472 చదరపు కిలోమీటర్లకు పెరగనుంది. ఈ మొత్తం ఏరియాకు పకడ్బందీగా జియో మ్యాపింగ్ అవసరం ఉంది. జియో రిఫరెన్స్ వ్యవస్థతో ఎలాంటి లోపాలు లేకుండా రూపకల్పన జరుగుతుంది. హెచ్‌ఎండీఏ పరిధి పెరగడంతో అదనపు యంత్రాంగం కీలకం కానుంది. ఎక్కడెక్కడ స్థానిక జోన్లు ఉండాలి. ఎంత మేరకు సిబ్బంది అవసరం. వారి అధికార పరిధి ఇలా పలు అంశాలను కన్సల్టెన్సీ ద్వారానే అధ్యయనం చేయించి తుది నివేదికను రూపొందించనున్నారు. మాస్టర్ ప్లాన్లోనే అతి కీలకమైన ప్లాన్ ఇది. దీని తయారీ బాధ్యతను కన్సల్టెన్సీకి అప్పగిస్తారు. వివిధ నగరాల్లో స్థానిక అభివృద్ధి ప్రణాళిక ఎలా ఉంది. అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి. ప్రజలకు మేలు జరిగే అంశాలను ఈ మాస్టర్ప్లాన్ రూపకల్పనలో చేర్చనున్నారు.

**మూడింటిపై ప్రతేక ఫోకస్** : కొత్త మాస్టర్ ప్లాన్‌లో మూడు అంశాలు (ప్రజారవాణా, నీటివనరులు, పెట్టుబడులకు అనుగుణంగా ప్రత్యేకంగా జోన్లు)కు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఓఆర్‌ఆర్, ఆర్‌ఆర్‌ఆర్ మధ్య రేడియల్, గ్రిడ్ రోడ్లు, అంతర్గత రహదారుల అభివృద్ధి, మెట్రో సేవల విస్తరణకు ప్రాధాన్యం కల్పించనున్నారు.జాతీయ రహదారులు, విమానాశ్రయంతో అనుసంధానం, జనాభాకు అనుగుణంగా ప్రజారవాణాను పటిష్ఠం చేసేందుకు మొబిలిటీ ప్లాన్‌లో వివిధ సూచనలు ఇవ్వనున్నారు. పారిశ్రామిక కారిడార్లు, వర్క్ ఫోర్స్, కొత్త పరిశ్రమల స్థాపనకు కావాల్సిన మౌలిక వసతులు ఇలా ఆర్థికంగా పురోగతి సాధించడానికి కావాల్సిన అన్ని అంశాలను ప్లాన్‌లో చర్చించనున్నారు. ఇప్పటి నుంచి వచ్చే 25ఏళ్లకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు

**ఇస్కా రాజేష్ బాబు, ఇండిపెండెంట్ జర్నలిస్ట్**

## బీసీమంత్రి, బీసీ.కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేసి ఏక్నాథ్ దుగ్గే.



**కూకట్ పల్లి, జూన్10(వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,బీసీ కమిషన్‌చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను మంగళవారం వారి కార్యాలయంలో కలిసి గొందలి సమాజ్ సంఘం ను బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర గొందలి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దుగ్గే. ఈ సందర్భంగా ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందలి సమజ్ సంఘం బీసీ జాబితాలో చేర్చాలని బీసీ జాబితాలో తమ కులం లేకపోవడంతో తమ పిల్లలు,తము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చాలా ఏళ్లుగా తమ గోడు వెల్లబోసుకుంటున్నామని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చి తమ సమస్యలు పరిష్కరించాలని బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,కు బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర గొందలి సమజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దుగ్గే.సానుకూలంగా స్పందించిన బీసీ మంత్రి ఉన్న ప్రభాకర్ గౌడ్,బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్.ఈ కార్యక్రమంలో యు.సందీప్, జి.అనిల్, ఆర్.సూరజ్, కె.పండరి, ఆర్.జగదీష్,గొందలి సమసజ్ సంఘం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న...మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జ్, టి పి సి సి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,



**కీసర, జూన్ 11:(వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం మేడ్చల్ నియోజకవర్గం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ కీసర లో ఇళ్లు పొందిన లబ్ధిదారుల ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, వారితోపాటు దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు రామ రావు, కీసర మండల్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప కాలనీ బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు మరియు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, విజయ్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పలు కాలనీలలో పర్యటించిన దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి



**కీసర, దమ్మాయిగూడ, జూన్ 11:(వార్తా ప్రభ)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల కార్యక్రమంలోదమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోనీ రాజీవ్ గృహకల్ప కాలనీల లో మరియు చీర్యాల వార్డు కార్యాలయంలోని పలు కాలనీలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా (తడి చెత్త– పొడి చెత్త) కార్యక్రమాన్ని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి, పలు కాలనీలలో తిరుగుతూ మహిళలకు తడి చెత్తను, పొడి చెత్తను వేరువేరు డబ్బాలలో వేసి చెత్త సేకరణ చేసే ఆటోలోనే వెయ్యాలని తెలియజేయడం జరిగింది. అందరూ పరిశుభ్రతను పాటిస్తే ఎలాంటి రోగాల బారిన పడకుండా ప్రజలు ఉంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మైగూడ మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప కాలనీ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు మరియు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి - ఎంపీ,ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ జూన్ 11:(వార్తా ప్రభ)**ఇందిరా ప్రియదర్శిని మైదానంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ సబ్ జూనియర్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. టోర్నమెంట్ లో ఉమ్మడి జిల్లాల జట్లు పాల్గొనగా.... క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. టోర్నమెంట్ విజేతగా హైదరాబాద్ జట్టు నిలిచింది.నిజామాబాద్, నల్గొండ రెండు,మూడవ స్థానాలను సాధించాయి. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జిల్లాలో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల నిర్వాహకులకు అభినందనలు తెలియచేశారు. తెలంగాణా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి,యూనుస్ అక్బని రాష్ట్రపాల్ తో పాటు పలువురు క్రీడాకారులు,కోచ్ లు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## అనుమానంతో భార్యను చంపిన భర్త.





**ఎల్బీనగర్ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జూన్ టెన్సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన వెలుగుచూసింది.భార్యపై అనుమానం వ్యక్తం చేసిన భర్తే ఆమెను హత్య చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం..తూర్పు గోదావరి జిల్లా కోమ్మనపల్లి గ్రామానికి చెందిన తకాడ అమ్ములు (30), భర్త మరియా దాస్ (35)తో గత మూడు సంవత్సరాలుగా భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇటీవలిదాకా పరస్పర అనుమానాల నేపథ్యంలో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. జూన్ 9వ తేదీ రాత్రి తీవ్ర వాగ్వాదం జరిగి,అదేరోజు అర్ధరాత్రి 1 గంట సమయంలో దాస్,చున్నీతో ఆమెను గొంతు కోసి హత్య చేశాడు.అనంతరం అత్తగారైన అర్జునాకు విషయాన్ని తెలియజేశాడు. సమాచారం అందుకున్న సరూర్ నగర్ సీఐ సైదిరెడ్డి,అడ్మిన్ ఎస్ఐ మారయ్య ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్ 10 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్,స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, శేరిలింగంపల్లి డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దుతామన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,కే రాంచందర్,పురం విష్ణువర్ధన్ రెడ్డి,నారాయణ,లక్ష్మణ్ గౌడ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,పవన్,వెంకటేష్,మల్లేష్,రాకేష్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## "ఈతను" పాఠ్యాంశంలో చేర్చండి

- ప్రకృతి ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్
- గ్రాంధీభవన్ లో వినతి పత్రం సమర్పణ



**కుత్బుల్లాపూర్ జూన్ 10 (వార్తాప్రభ) :** ఈతను పాఠ్యాంశంలో చేర్చాలని ప్రకృతి ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ అన్నారు. ఆయన మంగళవారం గాంధీభవన్ లో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఈతను పాఠ్యాంశంలో చేర్చాలని ముఖ్యమంత్రిని ఒప్పించే విధంగా విద్యాశాఖ చొరవ చూపాలని, దీనికి ముఖ్యమంత్రి స్పందించాలని కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ ఇది నిజంగా ముఖ్యమైన సమస్య అని ఎంతోమంది విద్యార్థులు ఈతరాక తమ ప్రాణాలు కోల్పోతున్నారని విచారణ వ్యక్తం చేశారు. తప్పనిసరిగా ముఖ్యమంత్రి, అలాగే విద్యాశాఖ తో చర్చించి ఈతను పాఠ్యాంశంలో వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

**కామారెడ్డి, జూన్ 10 (వార్తాప్రభ)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన సామాజిక న్యాయం హామీనీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ బిసి,ఎస్సీ,ఎస్టీ కులాలకు సంబంధించి మంత్రివర్గ విస్తరణలో రాజ్యాధికారాన్ని ఇవ్వడం హర్షణీయమన్నారు. జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి దక్కాలనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సంకల్పంలో భాగంగానే ఎస్సీ, ఎస్టీ,బీసీలకు కేబినెట్ లో చోటు , టి పీసీసీలో పదవులు దక్కాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీ పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో సాధ్యమైందన్నారు.

# ఎడిటోరియల్

## గుడివాడ ఫుల్ సైలెంట్... ఎందుకలా ?

విశాఖ జిల్లాలో మాజీ మంత్రి వైసీపీ కీలక నేత గుడివాడ అమర్నాథ్ గడబిడ అయితే ఎక్కడా లేదని అంటున్నారు. ఆయన అలిగారా లేక అసంతృప్తిగా ఉన్నారా లేక బిజీగా వేరే పనులలో ఉన్నారా అన్న చర్చ అయితే వైసీపీలో పెద్ద ఎత్తున సాగుతోంది.ఆయన విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులుగా ఉండేవారు. అయితే నెల రోజుల క్రితం ఆయన పదవి పోయింది. ఆయన ప్లేస్ లో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ అయిన కేకే రాజుని నియమించారు. ఆనాటి నుంచి గుడివాడ అయిపూ అజా లేకుండా పోయారు అని అంటున్నారు.ఆయనని విశాఖ పార్టీ బాధ్యతల నుంచి తప్పించడంతో అసంతృప్తికి గురి అయ్యారని అంటున్నారు. గుడివాడకి దీని కంటే ముందు గాజువాక ఇన్చార్జి పదవి నుంచి తప్పించి చోడవరం వైసీపీ ఇంచార్జి గా బాధ్యతలు అప్పగించారు. దాంతోనే ఆయన నిరాశ పడ్డారని అప్పట్లో చెప్పుకున్నారు.తాను ఉండే ప్రాంతానికి ఎంతో దూరంగా ఉన్న చోడవరానికి ప్రతీ రోజూ వెళ్ళి పార్టీ వ్యవహారాలను చక్కబెట్టడం సాధ్యపడుతుందా అన్నదే గుడివాడ ఆవేదన అని అంతా చెప్పుకున్నారు. అంతే కాదు ఆయన భీమునిపట్నం వైసీపీ ఇన్చార్జి బాధ్యతలను కోరుకున్నారు. కానీ అది కాస్తా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావుకు ఇచ్చేశారు.దాంతో గుడివాడకు పూర్తిగా విశాఖ జిల్లాతో బంధాలను కట్ చేశారు అన్న ఆవేదన ఆయనలో ఉందని అంటున్నారు. వైసీపీలో మొదటి నుంచి ఉంటూ వచ్చిన గుడివాడకు ఈ రోజుకీ సొంత నియోజకవర్గం అంటూ లేదని అంటున్నారు. ఆయన గాజువాక ప్రాంతానికి చెందిన వారు అయినా అక్కడ మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుటుంబం ఉందని దాంతో వారికి ప్రాధాన్యత ఇస్తూ అనకాపల్లికి పంపించి మరీ వైసీపీ గుడివాడని రాజకీయంగా బదిలీ చేసిందని అంటున్నారు.అలా అనకాపల్లి నుంచి ఎంపీగా ఎమ్మెల్యేగా పోటీ చేసిన గుడివాడ 2024 ఎన్నికల్లో గాజువాక నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. అయితే అదే తన సొంత నియోజకవర్గం కాబట్టి ఇంచార్జి బాధ్యతలతో కొనసాగిస్తారు అని భావించినా తిప్పల నాగిరెడ్డి కుమారుడు దేవాన్ రెడ్డికి బాధ్యతలు ఇచ్చారు. గుడివాడను చోడవరానికి ట్రాన్స్ ఫర్ చేశారువిశాఖ జిల్లా వాసిని అయిన తాను పోటీ చేయడనికి విశాఖ జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాలే లేవా అన్నది గుడివాడ ఆవేదన అని అంటున్నారు. ఇక గుడివాడ సొంత సామాజిక వర్గమైన కాపులు ఎక్కువగా విశాఖ ఉత్తరం, పెందుర్తి, భీమిలీ, గాజువాకలలో ఉన్నారు. హై కమాండ్ తలచుకుంటే ఈ నాలుగు చోట్లలో ఎక్కడో ఒక చోట అకామిడేట్ చేయవచ్చు అని అంటున్నారు.కానీ గుడివాడని ఏకంగా జిల్లా దాటించేశారు అని అంటున్నారు. దీని వెనక సొంత పార్టీలోని ప్రత్యర్థుల హస్తం ఉందని అనుమానించిన గుడివాడ తన నోటికి తాళం వేసుకుని ఫుల్ సైలెంట్ మోడ్ లోకి వెళ్లారని అంటున్నారు. మరి జగన్ కి అత్యంత సన్నిహితుడైన ఈ మాజీ మంత్రి తన పంతం నెగ్గించుకుని తిరిగి విశాఖ రాజకీయాల్లో పట్టు సాధిస్తారా అన్నదే చర్చగా ఉంది.

## నేటినుంచి ఐదు రోజుల పాటు చిట్టినగర్ లోని శ్రీవారి చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిట్టినగర్ నగరాల కళ్యాణమండపములో మంగళవారం విలేకర్ల సమావేశము లో చిట్టినగర్ లోని శ్రీవారి చతుర్దశి వార్షిక బ్రహ్మోత్సవాలు ఐదు రోజుల పాటు జరుగుతాయని పాలకవర్గం ప్రకటించారు. ఈ సమావేశంలో శ్రీ నగరాల సీతారామ స్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటి కార్యదర్శి డాక్టర్ మరుపిళ్ళ హనుమంతరావు, కోశాదికారి పిళ్ళా శ్రీనివాసరావు(లాయర్) మాట్లాడుతూ చిట్టినగర్ లో వేంచేసియున్న చిట్టి తిరుపతిగా కొలువై ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 11 బుధవారం నుండి 15 తేదీ ఆదివారం వరకు జరుగుతుందని వెల్లడించారు. ఏ సందర్భంగా కార్యక్రమాల బ్రోచర్ విడుదల చేశారు. కార్యక్రమములు 11 తేదీ బుధవారం ఉదయం సహస్ర కలశ యాత్ర కృష్ణానది నుండి జలము తెస్తామని అనంతరము ఉత్సవమూర్తులకు కలిశాభిషేకము, స్వామివారిని పెండ్లి కుమారుని చేయుట సాయంత్రము అఖండ దీపారాధన, వాస్తు పూజ, వాస్తు హెూమం, గరుడ ఆరాధన, జరుగుతుందన్నారు.12 తేదీ గురువారము ఉదయం విష్వక్సేన పూజ పుణ్య హవాచన, ధ్వజరోహిణి మరియు సంతానార్థులకు గరుడ ప్రసాదము ఇవ్వబడును సాయంత్రం నిత్య హెూమం, అష్టకరి హెూమం, నవగ్రహ ఆరాధన, సహస్త్ర దీపాలంకరణ జరుగునని తెలిపారు. 13వ తేదీ శుక్రవారం ఉదయం నిత్య హెూమం, బలిహరిణ, సామూహిక కుంకుమార్చన సాయంత్రము నిత్య హెూమం, ఎదుర్కోల ఉత్సవము, మరియు శ్రీవారి కల్యాణ మహెూత్సవం సాయంత్రం 7 గంటల నుండి జరుగుతాయన్నారు. 14వ తేదీ శనివారము ఉదయం నిత్య హెూమం, మహాశాంతి హెూమం మరియు శ్రీ పుష్ప యాగము జరుగును. సాయంత్రము గరుడ వాహనంపై స్వామివారి నగరోత్సవం జరుగును. 15 తేదీ ఆదివారము ఉదయం శ్రవణా నక్షత్రం సందర్భంగా ధ్రువ మూర్తి, ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకం ,వసంతోత్సవం చక్రస్నానము పూర్ణాహుతి,సాయంత్రము 6:30 గంటలకు స్వామివారి పవళింపు సేవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని)ని, పశ్చిమనియోజక వర్గ శాసన సభ్యులు యలమంచలి సృజనా చౌదరి ని, నగరములో ఉన్న వివిధ పార్టీ నాయకులను, రాష్ట్రములో ఉన్న ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లును దేవస్థానము వారు ఆహ్వానించమన్నారు. ఈ ఉత్సవంలో కమిటీ సభ్యులు, నగరాల శాశ్వత సభ్యులు, ఈ ఉత్సవానికి సహకరించిన దాతలు, భక్తులు మరియు వివిధ శాఖల అధికారులు, యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదల స్వీకరించగలరని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రములో కార్యదర్శి డాక్టర్ మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి:-పిళ్ళ శ్రీనివాసరావు అద్వకేట్,జాయింట్ సెక్రటరీ పొట్నూరి దుర్గా ప్రసాద్(రాజా), కామందుల నరసింహారావుగారు,తమ్మిన సూర్యకుమారి , మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వర్షాకాలం లో కూడా అన్న క్యాంటీన్ లో పరిశుభ్రమైన వాతావరణము ఉండాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వర్షాకాలంలో అన్న క్యాంటీన్ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని పటమట లోగల అన్న క్యాంటీన్ ను పరిశీలించిన కమిషనర్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కనకదుర్గ నగర్, పటమట, మహానాడు రోడ్డు, పంట కాలువ రోడ్డు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలోని అన్న అన్నింటిలోనూ, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలని, ఆహారము ఉన్న చోట ఈగలు అపరిశుభ్రమైన వాతావరణము లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ఉండాలని, త్రాగునీటి, వాడుకనేటి సరఫరా నిరంతరం ఉండేటట్టు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అన్నారు.వర్షాకాలం దృశ్య డీసిల్టింగ్ పనులను శరవేగంగా చేయాలన్నారు. ఒకవేళ డ్రైనులు అన్నిటిలోనూ డిసిల్టింగ్ పనులు పూర్తయినప్పటికీ అవసరమైన ప్రతి డ్రైన్ లో మరలా డీసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కనకదుర్గ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు, నిర్మాణ పురోగతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ని అడిగి తెలుసుకుని ఎటువంటి ఇబ్బందులు ఉన్న సమస్యలు ఉన్న వెంటనే తమకు తెలియజేయాలని అన్నారు. మానడు రోడ్డు పంట కాలవ రోడ్డు పర్యటించి పరిశుద్ధ నిర్వహణ పరిశీలించారు రోడ్డుపైన వ్యర్థాలు ఉండకుండా వెంటనే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, ప్రతిరోజు రోడ్లను శుభ్రపరచాలని విజయవాడ నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా ఉంచాలని అన్నారు. ఈ పర్యటనలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్ పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, బయాలజిస్ట్ సూర్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర సాధనకు సమష్టి కృషి

- కే బి ఎన్ కళాశాలలో కార్యదర్శి డాక్టర్ తూనుకుంట్ల శ్రీనివాసు
- 1500 మంది విద్యార్థులతో యోగ సాధన








**విజయవాడ పశ్చిమ, జూన్ 10: (వార్తా ప్రభ ప్రతినిధి)**భారతదేశం ప్రపంచానికి అందించిన అద్భుతమైన వరం 'యోగ' అని, యోగాంధ్ర సాధనకు పౌరులంతా సమష్టి కృషి చేయాలని కెబిఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం కెబిఎన్ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, ఎన్ ఎస్ ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 1500 మంది విద్యార్థులతో యోగసాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ తమ కళాశాల విద్యాప్రణాళికలోయ యోగాను భాగంగా చేర్చామని, నిత్యం ప్రతి విద్యార్థి యోగసాధన చేసేలా టైంటేబుల్ అమలుచేస్తున్నట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి మాట్లాడుతూ యోగ ద్వారా శరీరానికి దృఢత్వం, మానసిక స్థిరత్వం, అంతర్గత శాంతి లభిస్తాయన్నారు. నూతన విద్యావిధానం కూడా యోగను చదువులో భాగం చేయాలని సూచించిందన్నారు. హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా చైతన్యవంతమయ్యేందుకు యోగసాధన తప్పనిసరి అన్నారు. అనంతరం 1500 మంది విద్యార్థులు సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, ధ్యానం, తదితర యోగా ఆసనాలు సాధన చేసారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డి హేమచంద్రరావు, యోగ శిక్షకులు గౌరీనాథ్ విద్యార్థుల చేత యోగ సాధన చేయించారు. కళాశాల కమిటీ అధ్యక్షులు ఉసిరిక ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు బి.వి.బాలకోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ విభాగం కన్వీనర్ డాక్టర్ కే రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ పి.ఎల్ రమేష్, డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.పవన్ కుమార్, ఎం. శాంతి బాబు, పి గౌతమీ దేవి, ఎం. సాంబశివరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ , ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారికి అధిక ప్రాధాన్యతని ఇస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సీ( లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మంగళవారం భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా కొత్తపేటకు చెందిన వీ పూర్ణ నరేష్ ( 35) ముక్కుకి ఇన్ఫెక్షన్ సోకడంతో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 2 లక్షల 75 వేల ఎల్.ఓ.సి పత్రాన్ని అందజేశారు అదేవిధంగా రామరాజ్యనగర్ కు చెందిన కే కుమార్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 4 లక్షల 18 వేల ఎల్.ఓ.సి పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .కూటమి నేతలు వేంపలి గౌరీ శంకర్, గడ్డిపాటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బావిశెట్టి క్రికెట్ టోర్న మెంట్ ను సందర్శించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్





**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన నేత, బావిశెట్టి ప్రీమియర్ లీగ్ ఆర్గనైజర్ బావిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మంగళవారం సందర్శించారు. సితార లేబర్ కాలనీ, గ్రౌండ్ లో బావిశెట్టి ప్రీమియం లీగ్ ను గత 14 రోజులుగా నిర్వహిస్తున్నారు.కార్తీక్ సీసీ టీం, డార్లింగ్ సీ సీ టీమ్ లు ఫైనల్స్ కు చేరుకున్నాయి . ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఫైనల్స్ కి చేరుకున్న రెండు టీం లను అభినందించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు.

## ఎగతాళి చేయకు



పేదోళ్ల స్థితిని చూసి
ఎగతాళిగా నవ్వకు
వారంతా దైవ సృష్టి
ఈ వాస్తవం మరువకు
స్థాయిని బట్టి గర్వించకు
అపహాస్యమే చేయకు
ఒకే స్థితి ఎప్పుడు ఉండదు
ఏదైనా జరుగవచ్చు
కుమిలి కుమిలి ఏడ్వవద్దు
ఎదుటివారి ఎదుగుదలకు
నీచమైన బుద్ధితో
అపకారం తలపెట్టకు
చేతనైతే సాయం
అందించుము ప్రేమతో
లేక వహించు మౌనం
మిగుల గొప్ప మనసుతో

**గద్వాల సోమన్న**
,సెల్:9866414580

## చత్రపతి శివాజీ స్ఫూర్తిగా హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలి

**బాపట్ల జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి పిలుపు**



**చెరుకుపల్లి మండలం జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమరసత సేవా ఫౌండేషన్ నగరం మండల సమావేశం కాపు రామాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బయ్యన వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ ఈ నెల జేష్ఠ శుద్ధ త్రయోదశి 9వ తేదీ శివాజీ పట్టాభిషేకం జరిగిన రోజును హిందూ సామ్రాజ్య దినోత్సవం గా జరుపుకుంటూ చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిగా హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. జూన్ నెలలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు మండల సమావేశాలు, 14వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించాలని 6, 23 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తనలు జరగాలి అని తెలిపారు, జిల్లా బాలవికాస్ కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి మాట్లాడుతూ 11వ తేదీ రైతులందరూ సుభిక్షంగా ఉండాలని ఏరువాక పౌర్ణమి హారతులు అన్ని దేవాలయాలలో నిర్వహించాలని తెలియజేశారు. టీటీడీ నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన దేవాలయాలలో అది వచ్చినప్పుడు బాలవికాస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, జిల్లా ప్రభుత్వ సంబంధాలు ప్రముఖ్ బొలగాని వెంకటేశ్వర్లు ,సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, చింతయ్య, కోదండరామయ్య తదితరులు పాల్గొన్నారు

## హిందూ సాంమ్రాజ్య దినోత్సవం ఘనంగా జరుపుకుందాం

**పొన్నపల్లి సత్యనారాయణ పిలుపు**



**చెరుకుపల్లి మండలం జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాపట్ల మార్కెట్ దగ్గర గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జ్యేష్ట శుద్ధ త్రయోదశి రోజున హిందూ పద పాద్ షాహి బిరుదునిచ్చి చత్రపతి శివాజీ గా బంగారు సింహాసనంపై ఉంచి పట్టాభిషేకం చేసిన రోజును హిందూ సామ్రాజ్య దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆ సందర్భంగా మనం కూడా వేడుకలు ఘనంగా నిర్వహించాలని సత్యనారాయణ పిలుపునిచ్చారు. జిల్లాకన్వీనర్ శ్రీనివాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లి జిజియా బాయి రామాయణ మహాభారత వీర గాథలను తెలియజేస్తూ సమర్థ రామదాసు గురువు మార్గదర్శకత్వంలో తన 17వ సంవత్సరము నుండి 72 కోటలను జయించి 12 చదరపు కిలోమీటర్ల పరిధిలో 300 కోటను నిర్మించి హిందూ సామ్రాజ్యాన్ని నెలకొల్పిన చత్రపతి శివాజీ హిందూ ధర్మ రక్షకుడిని అందరూ వారిని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపూడి అంకమ్మ చౌదరి, బొలగాని విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, చిల్లా సత్యనారాయణ, మండల కన్వీనర్ మోదడుగు సూరిబాబు, జంజనం హేమశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పి కేశినేని శివనాథ్(చిన్ని) కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు...



**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ చైర్మన్, హిందుపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. తెలుగు మహిళలు,టిడిపి నాయకులు, తెలుగు యువత విద్యార్థులు , కార్యకర్తలు ఆనందోత్సహాల మధ్య కేక్ కట్ చేసి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో అగ్ర కథానాయకుడిగా రాణిస్తూ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా ఎంతో మంది పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్న కల్మషం లేని వ్యక్తి హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ అంటూ కొనియాడారు. బసవతారకం కేన్సర్ హాస్పిటల్ చైర్మన్గా అనేక మంది క్యాన్సర్ రోగులకు ప్రాణదానం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ , ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, విజయవాడ పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి చిట్టా నిర్మల, టిడిపి నాయకులు బొప్పన భవనకుమార్, వల్లభనేని నరసింహాచౌదరి, పేటెటి రాజమోహన్, కిలారి చంద్రశేఖర్,బొర్రా గాంధీ, మాదిగాని గురునాథం,కాకు మల్లిఖార్జునరావు, సంకె విశ్వనాథం, పరిశపోగు రాజేష్, ఎమ్.డి. ఇర్ఫాన్, అబీద్ హుస్సెన్,, తెలుగు మహిళ నేతలు రాయి రంగమ్మ, వీరపనేని అరుణ, ఎస్.సున్నాబి, మొకరు రంగ మహాలక్ష్మి, ఎస్.అమీనా, జి.పండు, ఎస్.కె.ఫాతిమా, గౌరి, శైలు, ఎస్.కె.రమీజా, కె.స్రవంతి, మాదాల రాజ్యలక్ష్మి, మాదాల సత్య లతో పాటు తెలుగు యువత విద్యార్థులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్ణీత లక్ష్యసాధనకు అధికారులు నిరంతరం కృషి





**మచిలీపట్నం జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో గత మే నెల 21వ తేదీ నుండి మొదలైన యోగ ఆంధ్ర కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నేతృత్వంలో సంయుక్త కలెక్టర్ యోగాంధ్ర కార్యక్రమాల సంపూర్ణ పర్యవేక్షణ అధికారి గీతాంజలి శర్మ , సమన్వయ అధికారి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు పర్యవేక్షణలో యోగాంధ్ర కార్యక్రమాలు సజావుగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లాలో 7,19,464 మంది ఊర్లను పౌరులను యోగాంధ్రలో చేర్చాలని లక్ష్యం కాగా అందులో 97% ఇప్పటివరకు ఆసక్తి కలిగిన 6,97,437 మంది పౌరుల పేర్లను నమోదు చేశారు. నిర్ణీత లక్ష్యసాధనకు అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఉపాధి హామీ సిబ్బందితో సమన్వయం చేసుకొని ఇంటింటికి తిరిగి యోగా విశిష్టతను వివరించి పౌరుల అంగీకారంతో వారి పేర్లను సంబంధిత యాప్ లోనూ వెబ్ పోర్టల్ లోను నమోదు చేస్తున్నారు.జిల్లాలో 144 మాస్టర్ ట్రైనర్లు, 5,132 మంది ట్రైనర్లు ఎంపికయ్యారు. ఇప్పటివరకు 5115 మంది ట్రైనర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది.ప్రతి ట్రైనరు మాస్టర్ ట్రైనర్లకు ఆన్లైన్ డేటాబేస్ ద్వారా అనుసంధానం చేశారు. ప్రతి పౌరుడు ఆన్లైన్ డేటాబేస్ ద్వారా ట్రైనర్ కు అనుసంధానం చేశారు.అందులో 5,004 మంది ట్రైనర్లను 5,91,865 మంది పౌరులకు అనుసంధానం చేశారు. ఒక్కో సచివాలయం పరిధిలో 9 మంది ట్రైనర్లు 150 మంది పౌరులకు యోగా శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. యోగా శిక్షణలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించడం జరుగుతున్నది.ఇందుకోసం 5,132 వేదికలు అవసరం కాగా ఇప్పటివరకు 4,688 వేదికలను సిద్ధం చేశారు.జిల్లా మొత్తం 7,19,464 మంది పౌరులకు శిక్షణ ఇవ్వాల్సిన లక్ష్యం కాగా పేర్లు నమోదైన 6,98,387 మందిలో ఇప్పటివరకు 22,583 మందికి గత రెండు దశల్లో శిక్షణ ఇచ్చారు యోగ పోటీలను గ్రామ, మండల, పట్టణ స్థాయిలో నిర్వహించడం జరిగింది. గ్రామస్థాయిలో గత మే నెల 26 నుండి 30వ తేదీ వరకు యోగ పోటీలు నిర్వహించారు. అలాగే మండల, పట్టణ స్థాయిలో ఈనెల 2 వ తేదీ నుండి ఈనెల 7వ తేదీ వరకు నిర్వహించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో ఈనెల 10వ తేదీ మంగళవారం నుండి 14వ తేదీ వరకు యోగ పోటీలు నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయిలో ఈనెల 16 నుండి 18వ తేదీ వరకు యోగా పోటీలు జరగనున్నాయి. మండల స్థాయిలో యోగ పోటీలు 30 ప్రాంతాల్లో 519 పోటీలు నిర్వహించగా 3,377 మంది పాల్గొన్నారు. అందులో 1,568 మంది విజేతలుగా నిలిచారు. వారందరికీ జిల్లా స్థాయిలో మచిలీపట్నం నగరంలోని చిలకలపూడి పాండురంగ స్వామి ఉన్నత పాఠశాల లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి యోగా పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ పోటీలు 10 నుంచి 18 సంవత్సరాల లోపు జూనియర్ల విభాగం, 18 నుంచి 35 సంవత్సరాల యువతకు, 35 సంవత్సరాల పైబడి ఉన్నవారు సీనియర్ల విభాగంలో యోగ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు డాక్టర్లు ఏ మాధవి, పూర్ణచంద్రరావు, లక్ష్మి సౌజన్య, బి ప్రసన్న, శ్రీదేవి, శాంతి ప్రియ న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు.ఈనెల 13వ తేదీన ప్రముఖ బౌద్ధక్షేత్రమైన ఘంటసాల లో బౌద్ధ స్తూపం వద్ద ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తమవుతుంది. అలాగే ఈనెల 19వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కూడా ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లా యంత్రాంగం నిర్వహించనున్నది. ఈనెల 6 వ తేదీన ప్రముఖ నాట్య క్షేత్రమైన మొవ్వ మండలం కూచిపూడిలో జరిగిన ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాలను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో నాట్య భంగిమలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమాలను తిలకించి కృష్ణాజిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుని రిమాండ్

**నిందితునిపై పోక్సో యాక్టు ప్రకారం కేసు నమోదు**

**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైనర్ బాలికను మాయమాటలతో లొంగదీసుకొని ఆమెపై పలుమార్లు అత్యాచారం కి పాల్పడిన ఓ యువకుడిని కోర్టువారు 15 రోజులు రిమాండ్ కి పంపారు. కొత్తపేట పోలీసులు కథనం ప్రకారం చిట్టినగర్ ఉప్పలపాటి రామచంద్రరావు వీధికి చెందిన శొంఠి భాను శంకర్( 28) బిల్డింగ్ మెటీరియల్ సప్లయి సూపర్వైజర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు .అతనికి వివాహం కాగా దంపతులు మధ్య విభేదాలు వచ్చి అతని భార్య పుట్టింటికి వెళ్ళిది. పెద్దలు సర్ది చెప్పినా ఆమె కాపురానికి రాలేదు. దాంతో ఒంటరిగా ఉంటున్నాడు. శంకర్ ఇంటికి ఎదురింట్లో నివాసం ఉంటున్న 15 ఏళ్ల బాలిక తో పరిచయం పెంచుకొన్న శంకర్ అమె ను మాయమాటలతో మభ్యపెట్టాడు. పెళ్లి చేసుకొంటానని నమ్మించి పలుమార్లు శారీరక అవసరాలు తీర్చుకున్నాడు. విషయం గమనించిన స్థానికులు బాలిక తల్లిదండ్రులు దృష్టికి తెచ్చారు. దాంతో అమెను గట్టిగా నిగ్గుతీయగా అసలు విషయం బాలిక బహిర్గతం చేసింది. ఈ నెల 2 న నిందితుడు ఆ బాలికను తనింటికి పిలిచి ఆమెపై అత్యాచారం చేశాడు. తర్జన భర్జనలు అనంతరం బాలిక తల్లి నిందితుడి నిర్వహకంపై సోమవారం కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. వెస్ట్ డివిజన్ ఏ సి పి దుర్గారావు ఈ కేసును స్వయంగా దర్యాప్తు చేపట్టారు. నిందితునిపై ఆరోపణలు నిజమేనని నిర్ధారించిన అనంతరం అతడ్ని మంగళవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. కోర్టు వారు నిందితుడ్ని 15 రోజులు డిమాండ్ విధించారు.

## తాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలి

**ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**





**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెచ్ బీ కాలనీ లోనీ 350 ,450 ఎస్.ఎఫ్. టి బ్లాకుల వద్ద గత 15 రోజులుగా తలెత్తిన తాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించి త్రాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ సంబంధిత అధికారులకు తెలిపారు .కాలనీలోని తాగునీటి సంప్ వద్ద తలెత్తిన సమస్యను కూటమి నేతలు ప్రత్తిపాటి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లడంతో సోమవారం సంప్ వద్దకు వెళ్ళి అక్కడ జరుగుతున్న మరమ్మతులను గురించి ఆయన ఆరా తీశారు. విద్యుత్ మోటార్ లో తలెత్తిన సమస్య వలన ప్రెజర్ అందక ప్రధాన పైపుకు నీటి ప్రవాహం తగ్గటంతో ఇబ్బందులు ఎదురయ్యాయని సమస్యను పరిష్కరిస్తున్నామని వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ కాజా వివరించారు. మోటార్ లో తలెత్తిన సమస్యలను త్వరితగతన పరిష్కరించి త్రాగునీటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రత్తిపాటి శ్రీధర్ కోరారు. ఎన్డీఏ కూటమి నేతలు యేదుపాటి రామయ్య, సీత చంద్రశేఖర్, పచ్చవ మల్లికార్జున, బ్రహ్మారెడ్డి, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు ఫణీంద్ర, కొల్లి దుర్గారావు ఉన్నారు.

## భ్రమలోనే కొండపల్లి తెలుగు తమ్ముళ్లు

***అభద్రత భావంతో టిడిపి నైతిక ఓటమి***

***వైకాపా జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు పచ్చిగోళ్ల పండు***



**ఇబ్రహీంపట్నం, జూన్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పురపాలక చైర్మన్ కైవసం చేసుకుంటామని ఇంకా భ్రమలోనే కొండపల్లి మున్సిపాలిటీ తెలుగు తమ్ముళ్లు ఉన్నారని ఎద్దేవా చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షులు పచ్చిగోళ్ళ పండు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ / వైస్ చైర్మన్ అభ్యర్థులును ఎన్నుకోమని హైకోర్టు నుంచి వచ్చిన కవర్ తెరవకుండా సమావేశం వాయిదా వేసి ఓడిపోతామని అభద్రతాభావంతో టిడిపి నైతిక ఓటమి అంగీకరించిందని అన్నారు. ఉద్దేశం పూర్వకంగా అధికారులతో వాయిదా వేయించడం వారి అభద్రతాభావానికి నిదర్శనం అని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నైతికంగా గెలిచిందని, భయంతో తెలుగుదేశం పార్టీ పారిపోయిందని అన్నారు.పూర్తి మెజారిటీ ఉన్నప్పుడు ముందే న్యాయస్థానం ఆశ్రయించకుండా కాలయాపన చేశారని, తీరా కోర్టు తీర్పు వచ్చిన తర్వాత వాయిదా వేస్తున్నారని అన్నారు. సాంకేతిక లోపాలు అని చెప్పడం హాస్యాస్పదం గా ఉందని, వారం తర్వాత ఎన్నిక నిర్వహించిన వైసీపీ దే విజయం అని భీమా వ్యక్తం చేశారు. ఇకనైనా భ్రమలో నుంచి బయటికి రావాలని టిడిపి తమ్ముళ్లుకు హితవు పలికారు పచ్చగోళ్ళ పండు.

## మహిళలను దూషించడం మీడియా స్వేచ్ఛ ఎలా అవుతుంది?

**ఏ పి జే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరం బ్రహ్మయ్య**



**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాజధానిని అమరావతి దేవత రాజధాని కాదు.. వేశ్యల రాజధాని అంటూ మహిళలను అవమానించే విధంగా జరిగిన చర్చకు సాక్షి యాజమాన్యం తమకు సంబంధం లేదని ప్రకటించడం రాష్ట్రంలోని మహిళలను ప్రధానంగా అమరావతి ప్రాంత మహిళలనుఅవమానించడమే అవుతుందని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నవరపు బ్రహ్మయ్య మంగళవారం విడుదల చేసినప్రకటననలో వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగంలో పత్రికా/మీడియా స్వేచ్ఛకు సంబంధించిన ప్రత్యేక ప్రస్తావన ఏదీ లేదు. రాజ్యాంగంలోనిఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం ప్రజలకు వున్న భావప్రకటనా స్వేచ్ఛ ఆధారంగానే పత్రికలు, మీడియా సంస్థలు పనిచేస్తాయి. రాజ్యాంగం ప్రజలకుభావ ప్రకటన స్వేచ్ఛ ఇస్తూనే నిర్దుష్టమైన నిబంధనలు విధించింది. స్వేచ్ఛ సంబంధించి "నీచేయి నా ముక్కు తాకనంతవరకే" అని ఒక ఆంగ్లరచయిత విశ్లేషణ చేశారు. ఈ నిబంధనల ప్రకారం వ్యక్తుల సమూహానికి, ఒక వ్యవస్థకు లేదా ఒక ప్రాంతాన్ని అవహేళన చేస్తూ, అవమానిస్తూమాట్లాడ కూడదు. అలా మాట్లాడే పక్షంలో ఆ వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చు. డిబేట్లో పాల్గొన వ్యక్తి చేసిన వ్యాఖ్యలకు తమకుసంబంధం లేదని సాక్షి యాజమాన్యం తమ తప్పితం నుంచి తప్పించుకొనే ప్రయత్నం చేస్తోంది. సహజంగా ప్రింట్ మీడియాకు సంబంధించిఏదైనా వార్త ప్రచురితమైతే ఆ వార్త రాసిన విలేకరి, పత్రికలో ప్రచురించే వార్తలపై పూర్తి హక్కు కలిగిన సంపాదకుడు, పత్రిక ప్రచురించే ప్రచురణకర్త బాధ్యత వహించాల్సి వుంటుంది. నిజానికి వార్త రాసేది విలేకరి అయినా, విలేకరి రాసిన వార్తను నిలిపివేసే అధికారం సంపాదకునికి,ప్రచురణకర్తకు వుంటుంది. అందువల్ల ఏదైనా వార్తపై కోర్టులో వేసు వేస్తే, విలేకరితోపాటు సంపాదకుడు, ప్రచురణకర్త కూడా బాధ్యతవహించాల్సి వుంటుంది. టెలివిజన్ ఛానళ్ల విషయానికి వస్తే టెలివిజన్లలో నిర్వహించే చర్చలో పాల్గొనేవ్యక్తులు తమంతట తాము పాల్గొనరు,టెలివిజన్ ఛానల్ నిర్వహకులే తమకు ఇష్టమైనవారిని స్వయంగా ఆహ్వానిస్తారు, అంతేకాకుండా డిబేట్లో పాల్గొనే వ్యక్తి వాడకూడని పదాలువాడిని, చట్టవిరుద్ధమైన అంశాలు ప్రస్తావించే పక్షంలో డిబేట్ నిర్వహకుడు వెంటనే నివారించడం, అవసరమైతే ఆ వ్యక్తిని డిబేట్లో పాల్గొనకుండాచేసే అవకాశం వుంటుందని ఆయన సమగ్రమైన సమాచారాన్ని వివరించారు.సాక్షి జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు సాక్షి ఛానల్లో తాను నిర్వహించే డిబేట్లో అమరావతి వేశ్యల రాజధానిఅని చర్చలో పాల్గొన్న జర్నలిస్టు కృష్ణంరాజు వ్యాఖ్యానం చేసినా ఖండించకపోవడమే కాకుండా, ఒక ఆంగ్ల పత్రికలో నేను కూడా చదివాననివ్యంగంగా నవ్వుతూ ఆవ్యాఖ్యను సమర్ధించారు. నిజానికి ఆయన చెప్పిన ఆంగ్ల పత్రికలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు అత్యధికంగా వున్న పది రాష్ట్రాలగురించి చెబుతూ కర్నాటక రాష్ట్రం మొదటి స్థానంలో, ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో వుందని మాత్రమే పేర్కొన్నారు. రాజధాని అమరావతి పేరుఎక్కడా ప్రస్తావించలేదు. అందువల్లఈ డిబేట్ ఉద్దేశ్యపూర్వకంగానే అమరావతి వేశ్యల రాజధాని అనే విషయాన్ని ప్రస్తావించారని అర్థంఅవుతోందని ఆయన వివరించారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందిని ఘనంగా సత్కరించిన ఎస్ ఐ..అర్జున్



**పెనుగంచిప్రోలు జూన్ 10( వార్త ప్రభ)** సాధారణ బదిలీలలో భాగంగా పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ నుంచి వివిధ పోలీస్ స్టేషన్ లకు వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్స్ నరేన్ కుమార్,సురేష్ లను మంగళవారం పెనుగంచిప్రోలు ఎస్ ఐ అర్జున్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఎక్కడున్నా విధినిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని పలువురు సహసర పోలీస్ మిత్రులు కొనియాడారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

***కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్***





**తిరుపతి : జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్, నట సింహం నందమూరి బాలకృష్ణ 65వ పుట్టిన రోజు వేడుకలను గ్రంథా యల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయ ంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసి బాలయ్యబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ మానవత్వం యొక్క నిలువెత్తు నిదర్శనం నందమూరి బాలకృష్ణ అని ఆయురారోగ్యాలతో ఆయన నిండు నూరేళ్లు జీవించి ప్రజా సేవతో పాటు, నటుడిగా మరెన్నో మంచి చిత్రాలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రమణ, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ వింగ్ సభ్యులు చప్పడి రాజశేఖర్, ఎమ్ సత్యవాణి తదితర నేతలు పాల్గొన్నారు.

## పలగాని నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన





**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనివిద్యాధరపురం,44 వ డివిజన్, చెరువు సెంటర్ వద్ద మంగళవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బీజేపీ సీనియర్ నేత రెడ్డిపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ప్రారంభించారు.పలగాని ఐ హాస్పిటల్ నేత్ర వైద్యులు డాక్టర్ ప్రజ్ఞ పర్య వేక్షణలో ఈ శిబిరంలో సుమారు 120 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 20 మందికి శుక్లాలకు ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారించారు , అర్హులైన వారికి పలగాని ఐ హాస్పిటల్ లో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారుస్థానిక కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు,ఎన్డీఏ కూటమి నేతలు నారిండి కిషోర్, ఏసుబాబు, శ్రీను, వెంకటేష్, మంగళపురి మహేష్, వేంపలి గౌరీ శంకర్,టి.ఎన్.ఎస్.ఎఫ్ భాను తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న షేక్ రషీదా తల్లి షేక్ మక్బూల్ జాన్ సంస్కరణ సభ



**మచిలీపట్నం జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కువైట్ లో ఉద్యోగం చేస్తున్న ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ రషీదా మాతృమూర్తి షేక్ మక్బూల్ జాన్ గత నెల మే 7వ తేదీన స్వస్థలమైన తిరుపతి జిల్లా గూడూరులో గుండెపోటుతో మృతి చెందారు. తల్లి మరణ వార్త తెలియడంతో రషీదా కువైట్ నుంచి తన ఇద్దరు పిల్లలతో గూడూరు వచ్చి స్వయంగా అంత్యక్రియలు జరిపించారు. ఈ విషయం తెలియడంతో పలువురు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగులు, బంధువులు, ఉమెన్స్ త్రైవ్ సభ్యులు స్వయంగా రషీదాను పరామర్శించి ధైర్యం చెప్పారు. కాకా ఈనెల 13న శుక్రవారం గూడూరు లోని ఆమె స్వగృహం నందు షేక్ మక్బూల్ జాన్ సంస్మరణ సభ సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు జరుగుతుందని రషీదా తెలిపారు. సంస్మరణ సభ అనంతరం విందు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సంస్మరణ సభ షాదీ మంజిల్, దర్గా వీధి, గూడూరు లో జరుగుతుంది. తన తల్లి ఆత్మ శాంతి కోసం జరుగుతున్న ఈ సభకు బంధువులు, సన్నిహితులు, సభ్యులు విచ్చేయవలసిందిగా కుటుంబ సభ్యులు షేక్ రషీదా, షేక్ అన్వర్, అమిత్, ఆశిష్, వసీంలు కోరారు

## వికసిత కృషీ సంకల్ప అభియాన్ కార్యక్రమం



**చేజర్ల జూన్ 10 (వార్తాప్రభ)** వికసిత కృషీ సంకల్ప అభియాన్ కార్యక్రమంను మంగళవారం చేజెర్ల రైతు సేవా కేంద్రంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాబోయే ఖరీఫ్ సీజన్ లో రైతులకు శాస్త్ర వేత్తలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇండియన్ రైస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ శాస్త్రవేత్త ప్రసన్నలక్ష్మి సురేఖ దేవి విజయకుమార్ నాయక్ డిహెచ్ఓ సుబ్బారెడ్డి మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ సీనియర్ నాయకులు లక్ష్మీనరసా రెడ్డి బీజేపీ నాయకులు సోమశిల దక్షిణ కాలువ డిసి కమిటీ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ వారి సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## సాక్షి మీడియాను నిషేధించాలి

**చిల్లకల్లు లో నినదించిన మహిళా శక్తి**

**జగ్గయ్యపేట, జూన్ 10 (వార్తప్రభ)**మహిళలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యానాలకు వేదికగా నిలిచిన సాక్షి మీడియాను నిషేధించాలని




వివిధ వర్గాలకు చెందిన మహిళలు మంగళవారం చిల్లకల్లు లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ప్రతినిధులు మాట్లాడుతూ డిబేట్ పేరుతో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు, గెస్ట్ ప్యానెల్ కృష్ణంరాజులు మనోభావాలు దెబ్బ తీసేలా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. అమరావతి రాజధానిపై అక్కసుతో సాక్షి మీడియా కుట్రకు తెరతీసిందని వారు ఆరోపించారు. దీని వెనుక మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి భారతిరెడ్డి ఉన్నారన్నారు. బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాక్షి మీడియాను నిషేధించాలి. జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్.. అంటూ ర్యాలీలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# వైసిపి నేతల దిష్టిబొమ్మ దగ్ధం

● అమరావతి మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసిన దేశం పార్టీ నాయకులు



**నందిగామ,జూన్ 10 (వార్తాప్రభ) :** స్థానిక కాకాని నగర్లోని శాసన సభ్యురాలు కార్యాలయం నుండి గాంధీ సెంటర్ వరకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం కూటమి నేతలు ర్యాలీగా చేరుకొని జగన్, వైయస్ భారతి, సజ్జల , కొమ్మినేని దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. సోమవారం సాక్షి ఛానల్ లో ప్రసారమైన అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలకు తీవ్రంగా నిరసన తెలుపుతూ దేశం పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి వైసీపీ నాయకుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. కొమ్మినేని, కృష్ణంరాజు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఆందోళన చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్,భారతి అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా దేశం పట్టి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఏచూరి రాము కాసర్ల లక్ష్మీనారాయణ వివిధ హోదాల కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన కిశోరి వికాసం -వేసవి శిక్షణా కార్యక్రమం..

● బాల్య వివాహహాల నివారణపై కిశోరి బాలికలకు అవగాహన







**గుడివాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రాజెక్ట్ నందు గల గుడివాడ -2 సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలలో చివరి రోజు (10 -06 -2025) బాల్య వివాహలు వలన కలిగే దుష్ఫలితాలు మరియు వాటి యొక్క నివారణ కార్యక్రమం స్కావెంజర్ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్త్రీ సంక్షేమ శాఖ అధికారిణి సిడిపిఓ ఏ విజయ ఫ్లోరెన్స్ మరియు సూపర్‌వైజర్ కె. నాగ జ్యోతి, నసీరున్నీసా లు హజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ కిషోరి బాలికలు బాగా చదువుకుని అన్ని విద్యలలో రాణించాలని బాల్య వివాహలు అడ్డు కట్ట వేయాలనీ మంచి చదువు వలన మంచి ఉద్యోగాలు సాధించి సమాజంలో ఎలా రాణించాలి అనేది వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జి వడ్డాది నాగరాజు, ఎంఎస్‌కె లు ఎస్ నాగకుమారి, రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు దుర్గ కుమారి, నగీనా, రాజ్యలక్ష్మి, సహయకులు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ రూరల్ మండలంలో.. :** గుడివాడ రూరల్ మండలంలో అన్ని సచివాలయాలలో అట్టహాసంగా ముగిసిన కిశోరి వికాసం వేసవి శిక్షణా తరగతులు మే 2 నుండి జూన్ 10వ తేది వరకు ప్రతి మంగళ వారం, శుక్రవారం ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ రోజు వలివర్తిపాడు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ ఏ. విజయ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ బాల వివాహాలు వలన కలిగే దుష్ప్రభావాలు మరియు నివారణ గురించి తెలియజేసారు. మ-ఖ్యంగా విద్య యొక్క ప్రాముఖ్యత పోషకాహారం, ఋతుస్రావం ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత, బాలల హక్కుల గురించి, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శల గురించి కిశోరి బాలికలకు మరియు వారి తల్లులకు వివరించారు. సూపర్‌వైజర్ ఏడి నసీరున్నీసా, మహిళాపోలీసు రజని, ఏ.ఎన్.ఎం భాగ్యశ్రీ అంగన్‌వాడీ కార్యకర్తలు డి. కస్తూరిబాయి, రంగమ్మ, కె.వి.రమణ మరియు సూపర్‌వైజర్ నాగజ్యోతి లు పాల్గొన్నారు.

**ఆటలపోటీలలో విజేతలకు బహుమతులు పంపిణి.. :** ఐ సి డి ఎస్ గుడివాడ ప్రాజెక్ట్ గుడివాడ వన్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో కిషోరీ వికాసం మరియు మన అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 10, 11 వార్డ్ లలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో సి డి పి ఓ విజయ ఫ్లోరిన్ మరియు సూపర్‌వైజర్లు భవాని, నాగజ్యోతి మరియు అరిఫా ల అధ్యక్షతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. సి డి పి ఓ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో నూతన విద్యా విధానం గురించి పిపి 1, పిపి 2 స్వేచ్ఛ ఆటల గురించి తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. కిషోర వికాసంలో భాగంగా కిషోర బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించి.. బాలికలకు ఉత్తేజ పరచడానికి బహుమతులను స్థానిక టిడిపి నాయకులు షేక్ సర్కార్, సయ్యద్ జబిన్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పైడిమర్రికి నివాళులు



**తిరువూరు,జూన్ 10 (వార్తాప్రభ) :** రూరల్ భారత దేశం నా మాతృభూమి ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, మల్లేలలో ఆయన విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఆర్. శేషం రాజు పూల దండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి పైడిమర్రి విగ్రహం పాఠశాలలో ఉండటం గ్రామానికే గర్వకారణం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో పైడిమర్రి జీవిత చరిత్ర రచయిత యం. రాం ప్రదీప్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఫలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి

● ఐ ఐ ఎఫ్ టి నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు

● త్వరలోనే క్యాంపస్ ను అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర మంత్రి హామీ



**కాకినాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో యు. కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద నిర్మాణంలో ఉన్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (IIFT) క్యాంపస్ పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది. ప్రతిష్ఠాత్మక ఐ ఐ ఎఫ్ టి క్యాంపస్ 2022 అక్టోబర్ లో కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణంలో భవనంలో తాత్కాలిక క్యాంపస్ ను అప్పటి కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయుష్ గోయల్ లు ప్రారంభించగా,అప్పటి రాష్ట్ర ప్రభుత్వం క్యాంపస్ శాశ్వత భవన నిర్మాణానికి యు.కొత్తపల్లి మండలం, పొన్నాడ వద్ద 25 ఎకరాల భూమిని కేటాయించింది. మొ-త్తం ప్రాజెక్ట్ వ్యయం రూ. 229.81 కోట్లు కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు భరించేలా ఒప్పందంతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు, అయితే అప్పటి వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేయడంతో క్యాంపస్ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. ఈ దశలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని క్యాంపస్ ను ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేయలనే లక్ష్యంతో గత ఏడాది నవంబర్ 20న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు, కేంద్రమంత్రి పీయుష్ గోయల్ కు లేఖలు రాసి నిధులు మంజూరుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు, దీంతో పాటు ఎప్పటికప్పుడు ఢిల్లీ లో సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రతినిధులను స్వయంగా కలిసి ఒత్తిడి తేవడంతో స్పందించిన కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా రూ. 25 కోట్లు నిధులు విడుదల చేసేందుకు అంగీకరించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వాటా నిధులతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను సమీకరించి త్వరలోనే క్యాంపస్ శాశ్వత భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# అంగన్ వాడి "బడి - బాట" కార్యక్రమం



**గుడివాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రాజెక్ట్ నందు గుడివాడ -2 సెక్టార్ నందు గల అన్ని అంగన్‌వాడిలలో మన అంగన్‌వాడి పిలుస్తుంది అంగన్‌వాడి బడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ రోజు శ్రీ రాం పురం, 9వ వార్డు అంగన్‌వాడి కేంద్రాలలో మీద అంగన్‌వాడి పిలుస్తుంది కార్యక్రమానికి సిడిపిఓ విజయ ఫ్లోరెన్స్, సూపర్‌వైజర్ నాగ జ్యోతి, నసీరున్నీసా లు హాజరయి అంగన్‌వాడి ఉన్నటువంటి సదుపాయాలు బోధించే విధానం ప్రి -స్కూల్ సిలబస్‌ల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మేడమ్, తల్లిదండ్రులు, అంగన్‌వాడి కార్యకర్తలు నాగమణి, రేవతి మరియు సహయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల ధరల పట్టికలు ఏర్పాటు చేయాలి

- వ్యవసాయ శాఖ ఏడి శశికళ



**విస్సన్నపేట,జూన్ 10 (వార్తాప్రభ) :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు ఎరువులనే రైతులు వినియోగించుకోవాలని ఇటీవల పత్తి వరి మొక్కజొన్న విత్తనాల అమ్మకం దారులు నేరుగా రైతుల వద్దకు వెళ్లి అధిక దిగుబడులు వస్తాయని నమ్మబలికి విత్తనాలు సరఫరా చేస్తున్నారని వ్యవసాయ శాఖ ఏడి శశికళ మీడియా సమావేశంలో తెలియజేశారు. అధికారులు ప్రమేయం లేకుండా రైతులు గుర్తింపు లేని విత్తనాలు వాడ వద్దన్నారు. ఎరువుల షాపులలో రికార్డులు మెయింటైన్ చేయాలని ధరల పట్టిక ఏర్పాటు చేయాలని అధిక ధరలు అమ్మితే సహించేది లేదని ఆమె చెప్పారు. పటిష్టమైన సాక్ష్యాలు ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు సర్వజనులపై.. ఎమ్మెల్యే రాము

- స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు సర్వ జనులపై ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. జగన్నాధపురంలో వేంచేసియున్న శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవాల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా దేవస్థానంలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం మండపంలో జరుగుతున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము స్వామివారికి దేవస్థానం తరుపున కళ్యాణ పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారి కల్యాణ వేడుకల్లో భక్తులతో కలిసి, ఎమ్మెల్యే రాము భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కందుల గోపాలరావు, సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం చిట్టిబాబు, పెన్నేరు విశ్వనాథ్, నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, పట్టపు చిన్న, 32 వార్డ్ నాయకులు చందు శ్రీనివాసరావు, మొగులూరి శివరామకృష్ణ, గొర్ల నరేంద్ర, బొడ్డు కిషోర్ రెడ్డి, గొర్ల పాండురంగారావు, వగలూరి ప్రసాద్, ముట్టే వెంకటేశ్వరరావు పెద్ద సంఖ్యలో భక్తులు, పలు ధార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పై రైతులకు అవగాహన సదస్సు



**గుడివాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో గుడివాడ రూరల్ మండలం బొమ్ములురు గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప ఆభియాన్ కార్యక్రమాన్ని నిర్వాహించారు. ఈ కార్యక్రమంలో కెవికె ఉద్యాన వన శాస్త్రవేత్త డా॥ వి.మంజువాణి, టిడిపి రూరల్ అధ్యక్షుడు వాసే మురళీ లు మాట్లాడుతూ ఉద్యాన పంటలైన కూరగాయ పంటలలో అధిక దిగుబడినిచ్చు రకాలు, పంటల యాజమాన్య సస్య రక్షణ రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా లభిస్తాయన్నారు. మట్టి నమూనా పరీక్షలు, విత్తన లభ్యత, నేల ఆరోగ్యానికి అనుసరించి పోషక యాజమాన్యం కొత్త వంగడాలు, వ్యవసాయంలో యాంత్రికరణ తదితర వాటి వల్ల వచ్చే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డా॥ కళ్యాణ్‌బాబు, డా॥ రమేష్, ఎంఏఓ అనంతలక్ష్మి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుబ్బారావు, జనసేన రూరల్ మండలం అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అగాధంలో ఉన్న గుడివాడను ప్రగతి పథంలోకి.. : ఎమ్మెల్యే రాము

● రూ.2.86 కోట్ల నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న రహదారులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము.. కూటమి ఏడాది పాలనలో నందివాడ మం॥లో రూ.6.45కోట్ల అభివృద్ధి పనులు పూర్తి..



**గుడివాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి అన్ని రంగాల్లో అగాధంలో ఉన్న గుడివాడ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఒక్క ఏడాదికాలంలోనే నందివాడ మండలంలో రూ.6.45 కోట్లతో అభివృద్ధి పనులను పూర్తి చేయడమే నిదర్శనమన్నారు. నందివాడ మం॥లోని జనార్ధనపురం, నందివాడ, తుమ్మలపల్లి, తమిరిశ, రుద్రపాక, ఇలపర్రు గ్రామాల్లో రూ.2.86 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న 33 బీటీ మరియు సిసి రోడ్లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ఒక్క నందివాడ మండలంలోని రూ.6.45 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని చెప్పారు. నేడు ప్రజలందరితో కలిసి నందివాడ మండలంలో రోడ్ల పండగను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి ఆగాదం మాదిరి ఉన్న గుడివాడ నియోజకవర్గ పరిస్థితులను ప్రస్తుతం ప్రగతి పథంలోకి తీసుకొచ్చామని.. రాబోవు నాలుగేళ్లలో అభివృద్ధి చెందిన గుడివాడను మనందరం చూస్తామని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. రాబోవు రోజుల్లో రోడ్లు లేని గ్రామాలు అనేవి ఉండవని ఆయన స్పష్టం చేశారు. శంకుస్థాపన కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, డి.సి చైర్మన్ యార్లగడ్డ రవి, సీనియర్ టిడిపి నాయకులు ఆరేకపూడి రామశాస్త్రులు, చేకూరు జగన్ మోహన్ రావు, ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వేములపల్లి కోదండరామయ్య, ఎండిఓ పి.మల్లేశ్వరి, పంచాయతీ రాజ్ ఏ.ఈ. సూరిబాబు, డి.ఈ. బి.రవి, తాసిల్దార్ ఎన్. గురుమూర్తి రెడ్డి పలువురు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారీత ఆధ్వర్యాన ఉచిత మజ్జిగ పంపిణి..

● ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ వారీ ఆధ్వర్యంలో, శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మరియు భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ వారీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు.. ..





**గుడివాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ముగ్గు బజారు సమీపాన వాకర్ మిత్రులు సుధా ట్రేడర్స్ అధినేత కేవీ రమణ గారి వితరణతో సుమారు 600 మందికి ఉచిత మజ్జిగ అందించే ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా గుడివాడ మాజీ మున్సిపల్ చైర్మన్ లంకదాసరి ప్రసాద్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, జిల్లా గవర్నర్ సంక సుబ్బారావు, జిల్లా సెక్రెటరీ చిన్నం గంగాధర్, జిల్లా ట్రెజరర్ ఎం.సి.హెచ్ నారాయణ రెడ్డి, జిల్లా పిఆర్ఓ ఎం.వీర శేఖర్, మాజీ ఏవిపి బొగ్గరపు తిరుపతయ్య, పామర్తి కేశవరావు, కెవి రమణ, క్లబ్ ట్రెజరర్ చలువది మోహన్ రావు, కోలా వెంకటేశ్వరరావు, తాత భాస్కర, కస్సెట్టి ఉమా, గంటా చంద్రశేఖర రావు, సామి రామ్మోహన రావు, మెరుగుమాల బ్రహ్మయ్య, చంద్రశేఖర రావు మాస్టారు తదితరులు హాజరై కార్యక్రమమును జయప్రదం చేసారు.

**శాంతి వృద్ధాశ్రమంలో.. :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో క్లబ్ లైఫ్ పెట్రాన్ సభ్యులు వాకర్ తమ్మినేని రామ్మోహన్ రావు వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి వితరణతో శాంతి వృద్ధాశ్రమం వృద్ధులకు నెలవారి పచారీ సరుకులు బియ్యం కూరగాయలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, క్లబ్ అధ్యక్షుడు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, బొప్పన కుటుంబరావు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, కూరాకుల శ్రీ విష్ణు, కందిపల్లి సూర్యనారాయణ, మరడాని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కర్ల వృద్ధాశ్రమంలో.. :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జొన్నపాడు గ్రామ వాస్తవ్యులైన సరిపల్లి శ్రీనివాస రెడ్డి -అపర్ణ దంపతుల ఏకైక కుమార్తె మీనాక్షి ప్రియా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కర్ల వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరపతయ్య, జాజుల తాతారావు, పుట్టి వెంకటేశ్వరావు, కంతేటి హరిబాబు, కర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**బివిపి గుడివాడ శాఖ ఆధ్వర్యంలో.. :** భారత్ వికాస్ పరిషత్ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక నెహ్రూ చౌక్ సమీపంలో సంస్థ సభ్యులు షా అధిష్‌కుమార్ జైన్ మనవరాలు హారికజైన్ పుట్టిన రోజు సందర్భంగా అదిష్ కుమార్ జైన్ వితరణతో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షురాలు తిరుమలశెట్టి హారిక, కార్యదర్శి ఆదిరాజు వెంకటేశ్వరరావు, ఆదిల్‌కుమార్ కుటుంబ సభ్యులు, బొగ్గరపు తిరుపతయ్య, జ్ఞాన్‌చంద్ జైన్, గజవల్లి బాలకృష్ణ, గంటా చైతన్య, రాధాకృష్ణ, పంతగాని సురేష్, వంశీకిరణ్, సామి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం.. చిన పాండ్రాక టిడిపి గ్రామ కమిటీ సభ్యులు..



**కృత్తివెన్ను,జూన్ 10 (వార్తాప్రభ) :** పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేసిన,కృత్తివెన్ను మండలం చిన పాండ్రాక గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ సభ్యులు మరియు గ్రామ నాయకులు. అందరం కలిసి ఐక్యంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు విశ్వనాథపల్లి. మల్లి ఖార్జునరావు ప్రధాన కార్యదర్శి ముత్యాల.శివ రామ్ ప్రసాద్ ఉపాధ్యక్షులు అబ్దుల్ వాజిద్.సెక్రటరీ దాసరి స్వర్ణలత గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోడేబోయినబాబి నీ పరామర్శించిన నాయకులు



**హనుమాన్ జంక్షన్,జూన్ 10 (వార్తాప్రభ) :** వీరవల్లి కి చెందిన ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడేబోయి నబాబి తల్లి సీతారామాంజమ్మ దిశ కర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నాయకులు. ఈ కార్యక్రమంలో గన్నవరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన్ రావు, గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గరికపాటి శివశంకర్, రిటైర్డ్ రవాణా శాఖ కమిషనర్ జి ఆర్ రవీంద్రనాథ్, ఎంపీపీ వై నగేష్ ,నక్క గాంధీ, వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్, కొల్లా ఆనంద్ కుమార్, ఎంపీటీసీలు అమృతపల్లి, సూర్యనారాయణ,దోసరి నిర్మల, పడకల కోటేశ్వరరావు, మాజీ సర్పంచులు పిల్ల రామారావు ఉప సర్పంచ్ లంక అజయ్ కుమార్, గూడవల్లి రత్న సుధాకర్, తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ బ్యాంకుల విలీనం - 'చైతన్య గోదావరి ఖాతాదారుల పాలిట శాపం'



(నిమ్మరాజు చలపతిరావు)

**గుంటూరు,జూన్ 10 (వార్తాప్రభ) :** ఎంకి పెళ్లి సుబ్బి చావుకి వచ్చిన చందంగా ఆంధ్రప్రదేశ్ లో గ్రామీణ బ్యాంకుల విలీనం చైతన్య గ్రామీణ బ్యాంకు కు చెందిన దాదాపు 25 లక్షల మంది ఖాతాదారుల పాలిట శాపం గా మారింది. వాస్తవానికి ఈ విలీనం వల్ల ఆ బ్యాంకు ఉద్యోగులకు వచ్చిన నష్టమేమీ లేదు. కొద్ది రోజుల క్రితం రాష్ట్రం లోని చైతన్య గోదావరి, ఆంధ్ర ప్రగతి, ఆంధ్ర గ్రామీణ వికాస్, సప్తగిరి ఈ నాలుగు గ్రామీణ బ్యాంకులు ఏపి గ్రామీణ బ్యాంకు గా అవతరించాయి. విలీనం రోజు వరకు ఒక్క చైతన్య గోదావరి లోనే అత్యధిక వడ్డీ రేటు ఉండేది. ఇతర జాతీయ గ్రామీణ బ్యాంకుల కంటే కూడా అధికంగా సీనియర్ సిటిజన్స్ కు 8.6 శాతం సాధారణం గా 8.1 శాతం ఏడాది కాల డిపాజిట్ పై ఉండేది. విస్తృత ప్రచారం వల్ల డిపాజిట్లు కూడా దాదాపు రూ 13 వేల కోట్లకు చేరాయి. ఇతర గ్రామీణ బ్యాంకులలో తక్కువ వడ్డీ ఉందంటూ వాటితో సమానంగా అదీ ఎలాంటి ప్రచారం లేకుండా గుట్టు చప్పుడు కాకుండా అర్ధ శాతం తగ్గించి సీనియర్ సిటిజన్స్ కు 8.1 శాతం సాధారణం గా 7.6 శాతం వడ్డీని అమలు చేయటం ప్రారంభించారు. దీని వల్ల పాత చైతన్య గోదావరి బ్యాంకుకు చెందిన డిపాజిట్ దారులు ఒక లక్ష రూపాయలకు ఏడాది కాలానికి కనీసం రూ. 500 నష్టపోతున్నారు. బ్యాంకుల జాతీయకరణ తరువాత జాతీయ బ్యాంకులు పల్లె వాసులకు అందుబాటులో ఉండాలన్న నాటి ప్రధాని దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ లక్ష్యం తో దేశం లో గ్రామీణ బ్యాంకుల వ్యవస్థ ఏర్పడింది. రాష్ట్రం లో తొలిగా 1983 లో తెనాలి కేంద్రంగా నాటి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి నాదెండ్ల భాస్కరరావు చైతన్య గ్రామీణ బ్యాంకు ను ప్రారంభించగా అక్కడ ఆంధ్రపత్రిక విలేఖరి గా ఉన్న తను ఆ బ్యాంకు పురోగతి కై పలు వార్తా కథనాలు రాసినట్లు సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. ఆపై ప్రధాన కార్యాలయం గుంటూరు కు మారటం.....ఉభయ గోదావరి జిల్లాలు కూడా చేరటంతో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు గా రూపాంతరం చెందింది.

# ఎర్ర చెరువు మట్టిని బొక్కేస్తున్నారు

- అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్న పొందుగల ఎర్ర చెరువు మట్టి
- అనుమతులు లేకుండా అడ్డగోలుగా తొవ్వేస్తున్నారు.
- నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరి స్తున్న ఇరిగేషన్ అధికారులు
- అక్రమార్కుల నుంచి ఎర్ర చెరువును కాపాడాలంటున్న గ్రామస్తులు

ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం పరిధిలోని పొందుగుల గ్రామ శివారు ఎర్ర చెరువు మట్టి ని అధికార పార్టీ నాయకులు ఎలాంటి అనుమతులు లేకుండా బొక్కేస్తున్నారు.ఈ చెరువు అక్రమార్కుల కు కాసుల వర్షం కురిపిస్తోంది.ప్రభుత్వ అనుమతు లు లేకుండా ఈ ఇరిగేషన్ చెరువు నుంచి డబ్బు, పలుకుబడి ఉన్న నాయకులు,వేల క్యూబిక్ మీటర్ల మట్టిని జేసిబి లతో తోడి ట్రాక్టర్ల ద్వారా తరలించి పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నా రు.ఎర్ర చెరువులో మట్టిని బొక్కేస్తున్నారని తెలిసినా కూడా ఇరిగేషన్ ఏఈ,డిఈ, ఈఈ లు గానీ పట్టించు కోవడంలేదు. దీంతో ఎర్ర చెరువులో మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధిల్లుతుందని మైలవరం పట్టణ, పొందుగల గ్రామ వాసులు ఆరోపిస్తున్నారు. వివరాలలోకెళితే...





**మైలవరం,జూన్ 10 (వార్తాప్రభ) :** పొందుగుల గ్రామ శివారులోని ఎర్ర చెరువులో అనుమతులు లేకుండా అధికార పార్టీ నాయకులు కొంతమంది గ్రూపులుగా విడిపోయి మట్టిని తరలించి జేబులు నింపుకుంటున్నారు. సుమారు 100 ఎకరాల విస్తీర్ణం కలిగిన పొందుగల ఎర్ర చెరువు నుంచి మట్టిని మైలవరం పట్టణ పరిసర ప్రాంతాలలోని వెంచర్లకు, ఖాళీగా ఉన్న ప్రైవేటు స్థలాలకు తరలించి పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు.ఎర్ర చెరువులో అనుమతులు లేకుండా మట్టి తోలకాలు జరుగుతున్నాయని తెలిసినా ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిం చడం కొసమెరుపు.ఇంత పెద్ద ఎత్తున మట్టి మాఫియా జరుగుతుంటే ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరికి వారు ఇష్టాను సారంగా ఎర్ర చెరువును కొల్లగొడుతున్నారు. చెరువు లో జె సి బి లు పెట్టి మట్టిని తరలించడం ద్వారా పెద్ద గోతులు ఏర్పడ్డాయి.దీంతో చెరువు ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. అక్రమార్కులు ట్రక్ మట్టిని అవసరాన్ని బట్టి రూ.800 ల నుంచి రూ.1000 ల వరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధి కారులు స్పందించి పొందుగల ఎర్ర చెరువులో జరుగుతున్న మట్టి మాఫియాను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**మట్టితోలకాలకు ఎలాంటి అనుమతులు లేవు: - ఇరిగేషన్ ఏఇ రాజశేఖర్**

ఎర్ర చెరువులో మట్టితోలకాలకు ఎలాంటి అనుమతులు లేవని ఇరిగేషన్ ఏఇ రాజశేఖర్ వెల్లడించారు. అనుమతులు లేకుండా ఎవరైతే మట్టిని తరలిస్తున్నారా వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఎనిమిదేళ్లు గడిచినా...నష్టపరిహారానికి నోచుకోలేదు...!

- పరిహారం కోసం ఎన్నాళ్లు ఎదురు చూడమంటారు..?
- రెవిన్యూ, ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నిస్తున్న చంద్రాల గ్రామ బాధితులు
- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన బాధితులు

**మైలవరం,జూన్ 10 (వార్తాప్రభ) :** ఎనిమిదేళ్లు గడిచినా నష్టపరిహారానికి నోచుకోలేదని, పరిహారం కోసం ఎన్నాళ్లు ఎదురు చూడమంటారని ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం,చంద్రాల గ్రామానికి చెందిన బాధిత కుటుంబ సభ్యులు రెవిన్యూ,ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నిస్తున్నారు.మైలవరం -నూజివీడు ఆర్ అండ్ బి రహదారి విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన బాధితులు కుటుంబ సభ్యులతో కలిసి తమకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ 2016-17 సంవత్సరంలో మైలవరం -నూజివీడు రోడ్డు విస్తరణ జరిగిందనీ,రహదారి విస్తరణలో చంద్రాల గ్రామంలో సుమారు 65 మంది ఇల్లు,స్థలాలను కోల్పోయా రని తెలిపారు. నాటి నుండి నేటి వరకు బాధితులకు సుమారు 6 కోట్ల 75 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించవలసి ఉండగా ఇంతవరకు బాధితులకు నష్టపరహారం అందకపోవటం బాధాకరమన్నారు. మండల రెవెన్యూ,జిల్లా అధికారుల నిర్లక్ష్యం వల్ల చంద్రాల గ్రామానికి చెందిన బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ రోడ్డు విస్తరణ జరిగిన తర్వాత అనేక మంది కలెక్టర్లు,మండల రెవెన్యూ అధికారులు మారినప్పటికీ బాధితులకు మాత్రం న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారుల చుట్టూ తిరిగి చివరికి వేసారిపోయి రెవెన్యూ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించవలసిన పరిస్థితి వచ్చిందని అన్నారు, నాడు మంత్రిగా ఉన్న ఉమామహేశ్వరావు కానీ నేడు ఎమ్మెల్యే కాని ఒక్క ప్రజాప్రతినిధి కూడా స్పందించకపోవడం దుర్మార్గం అని అన్నారు. ఎన్నికల సమయంలో తప్పా ప్రజల కష్టాల పడుతున్న సమయంలో పట్టించుకోని ప్రజాప్రతినిధులు ఎందుకని ప్రశ్నించారు.సుమారు రెండు గంటలపాటు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కొనసాగించారు. కార్యాలయ సిబ్బంది సమాచారం మేరకు తహశీల్దార్ కలెక్టర్ మీటింగ్ లో ఉన్నానని 15 రోజులు గడువు కావాలని 15 రోజుల్లో డబ్బులు పడే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని డిప్యూటీ తహసీల్దార్ మరియు ఆర్ అండ్ బి అధికారులను పంపించి హామీ ఇవ్వడంతో బాధితులు ముట్టడి కార్యక్రమాన్ని విరమించారు.15 రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే గ్రామంలో రాస్తారోకో కు దిగుతామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకట్ రెడ్డి, చంద్రాల గ్రామ బాధితులు శివప్రసాద్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# విజయ జూనియర్ కళాశాల విద్యార్థినికి షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డు





**చల్లపల్లి/ అవనిగడ్డ,జూన్ 10 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా చల్లపల్లి లోని విజయ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని వంగర పావని షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డు సొంతంచేసుకుంది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సిఇసి గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన వంగర పావని జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ప్రభుత్వం వారు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధర్ రావు, జెసి గీతాంజలి శర్మ, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఆర్ఐఓ సాల్మన్ రాజుల చేతుల మీదుగా ప్రతిభా అవార్డును స్వీకరించింది .సిఇసి గ్రూపులో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం (965/1000) సాధించి, ప్రభుత్వం వారిచే షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డు అందుకున్న వంగర పావనిని కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీమ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు, అధ్యాపకులు , బోధనేతర సిబ్బంది అభినందించారు.

# విఘ్నేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత..



**కృత్తివెన్ను,జూన్ 10 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం యండపల్లి పంచాయతీ గాంధీనగరం గ్రామంలో శ్రీ అభయసిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు,అనంతరం ఆలయం వద్ద జరిగిన అన్న సమారాధనలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, పార్టీ నాయకులు పూర్ణచంద్రరావు, రాము శ్రీరామ్మూర్తి, గంగరాజు బంటుమిల్లి మండలపార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, మాజీ సర్పంచ్ పుప్పాల నరసింహారావు బిజెపి నాయకులు దాసరి శ్రీను కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు చెరువు కింద ముమ్మరంగా పైపులైన్ పనులు



**పెనుగంచిప్రోలు, జూన్ 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు చెరువు కింద పైపులైను పనులు శరవేగంతో జరగడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పైపులైన్ ద్వారా చెరువు నీరు చివరి ఆయకట్టు వరకు నిరం దించే ప్రధాన ఉద్దేశంతో పైపులైను వేయటం జరుగుతుంది . దీనివలన సుబ్బయి గూడెం ఆయకట్టు రైతులకు నీరు వృధా కాకుండా పైపుల ద్వారా నీరు అందించడం జరుగుతుంది . ఈ కాల్వ పైపులైను పనులను మంగళవారం తెలుగుదేశం పార్టీ పెనుగంచిప్రోలు గ్రామ మాజీ అధ్యక్షులు నల్లమనేని కొండ, గింజుపల్లి రామారావు,గింజు పల్లి సురేష్ తదితరులు పరిశీలించారు.

# కిషోరీ వికాసం లో బాల్యవివాహాల పై తల్లి దండ్రులకు అవగాహన




**పెనుగంచిప్రోలు,జూన్ 10 (వార్తాప్రభ) :** చిల్లకల్లు ప్రాజెక్టు ఐసిడిఎస్, సిడిపి ఓ లక్ష్మి భార్గవి ఆదేశాల మేరకు మంగళవారం పెనుగంచిప్రోలు గ్రామంలో మరియు సుబ్బయ్య గూడెం గ్రామంలో సూపర్వైజర్ కె.ఉషారాణి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యాలయం నందు కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కిషోర్ వికాసం కార్యక్రమంలో చివరి రోజు కావడంతో బాలికల తల్లిదండ్రులను పిలిపించి బాలికలను చదివించమని మరియు బాల్యవివాహాలు చేయటం వలన కలిగే అనర్ధాలు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా కిషోర బాలికలకు యోగా సెషన్స్ నిర్వహించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించిన వీడియోలను పిల్లలకు చూపించడం జరిగింది . అలాగే పిల్లల తల్లిదండ్రుల కు అవగాహన కల్పించి న్నారు,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉషారాణి, పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, వివో కాకాని పద్మ అంగన్వాడి కార్యకర్తలు, ఎమ్మెస్కేలు, ఏఎన్ఎం ఆశా వర్కర్లు,కిశోర బాలికలు వారి యొక్క తల్లిదండ్రులు, అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొనడం జరిగింది.

# సింగన్నగూడెం గ్రామంలో సీనియర్ టి.డి.పి. నేత పల్లగాని సూర్యనారాయణకు ఘనంగా నివాళులర్పించిన మండల టి.డి.పి. నాయకులు



**హనుమాన్ జంక్షన్,జూన్ 10 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం శివారు సింగన్నగూడెం గ్రామ ప్రముఖులు, సీనియర్ టి.డి.పి. నేత పల్లగాని సూర్యనారాయణ 101 సంవత్స రాల వయస్సులో నిన్న వృద్ధాప్యంతో మరణించటం జరిగింది. సింగన్నగూడెం గ్రామంలో ఈరోజు ఉదయం బాపులపాడు మండల టి.డి.పి. అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, పుసులూరు లక్ష్మీనారాయణ, బెజవాడ వెంకట కృష్ణారావు, తుమ్మల దశరథరామయ్య, గ్రామ టి.డి.పి. నాయకులు కసుకుర్తి అర్జునరావు తదితరులు సూర్యనారాయణ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి, తెలుగుదేశం జెండా కప్పి ఘనంగా నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ 1940 ప్రాంతంలోనే సూర్యనారాయణ నూజివీడు మెట్ట ప్రాంతంలో భారీగా తాటాకును సేకరించి కృష్ణా డెల్టా ఉయ్యూరు ప్రాంతంలో డెల్టా గ్రామాలలో తాటాకు వ్యాపారం చేసి ఎంతో పేరు గడించారని, ఉమ్మడి కృష్ణాజిల్లాలోని నూజివీడు అప్పటి శాసనసభ్యులు, మాజీ మంత్రి ఎం.ఆర్. అప్పారావు శిష్యునిగా, తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తరువాత అప్పటి నూజివీడు శాసనసభ్యులు కోటగిరి హనుమంతరావు శిష్యునిగా ఉంటూ డీలిమిటేషన్ తరువాత 2009 నుంచి 2024 ఎన్నికల వరకు గన్నవరం నియోజకవర్గంలో క్రియాశీలకంగా ఉంటూ సింగన్నగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. తొమ్మిది మంది కుమారులు, ఒక కుమార్తెను కలిగి అతిపెద్ద తెలుగుదేశం పార్టీ కుటుంబంగా వున్న సూర్యనారాయణ కుటుంబంలో ఆయన భార్య పల్లగాని సీతారావమ్మ 20 సం.లు పంచాయితీ పాలకవర్గ సభ్యురాలుగా, 20 సం.లు సింగన్నగూడెం పాలకేంద్రం పాలకవర్గ సభ్యురాలుగా పనిచేశారని, ఆయన కుమారుడు పల్లగాని వెంకట నాగేశ్వరరావు గతంలో పంచాయితీ ఉప సర్పంచ్ గా పనిచేశారని, ప్రస్తుతం ఆయన మనుమడు, యువనాయకుడు పల్లగాని వీరాంజనేయులు తెలుగుదేశం పార్టీ బూత్లలెవెల్ ఏజంటుగా ఉంటూ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు విజయానికి విశేషంగా కృషి చేయటం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి. నాయకులు అక్కినేని ధర్మరాజు, మరీదు తిరుపతిరావు, బత్తిన గంగాధరరావు, బత్తుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# జి.కొండూరు లో 'కిశోరి వికాసం'

- బాల్యవివాహాలు, లింగవివక్షతపై బాలికలకు అవగాహన కల్పించిన సిడిపివో పుష్పలత



**జి.కొండూరు,జూన్ 10 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో చివరి రోజు కిషోరి వికాసం కార్యక్రమాన్ని మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు, జి.కొండూరు సెక్టార్ సూపర్వైజర్ డి.జోజి కటాక్షం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సిడిపివో కె.పుష్పలత విచ్చేశారు.ఈ సందర్భంగా సిడిపివో బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు,లింగ వివక్షత ఆరోగ్యం,వ్యక్తిగత పరిశుభ్రత,పోషకాహారం తదితర అంశాలపై కిశోర బాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలు చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. అలాగే కిషోర బాలికలకు బాలల హక్కులు,రక్షణ,పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. బాలికల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధచూపడంతోపాటు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు వాటినుంచి బాలికలు ఎదుర్కొనే మార్గాలు గురించి పుష్పలత బాలికలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె లు ఇంద్రజ, లీల,అంగన్వాడీ కార్యకర్తలు బి.వాణి, ఈ.నాగమణి, బి.జయ కుమారి,కె హేన, పి.విష్ణు చందన, యమ్.మేరీ కిషోరి బాలికలు, తల్లిదండ్రు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోగులకు సీఎం సహాయనిధి వరం : యార్లగడ్డ



**గన్నవరం/హనుమాన్ జంక్షన్,జూన్ 10 (వార్తాప్రభ) :** రోగుల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారి వారిని ఆర్థికంగా ఆదుకుంటుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం లోని పలువురు రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసిలు, చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో బాపులపాడు మండలం వేలేరు గ్రామానికి చెందిన షేక్ నబియాకు రూ.2 లక్షలు, ఇదే మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన కట్టుబోయిన రమాదేవికి లక్ష రూపాయలు, విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామవాసి కొంపల్లి త్రిశాంఖ్ కు రూ. 2 లక్షల చెక్కును యార్లగడ్డ అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రోగులకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఉదారంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం ఆరోగ్య భీమాను ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో అత్యధికంగా సి.ఎమ్. ఆర్.ఎఫ్ నిధులు తీసుకువచ్చినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా రోగుల కుటుంబ సభ్యులు యార్లగడ్డ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడపాటి తులసి మోహన్, ఆవిర్నేని భవాని శంకర్, కాజ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలవారి కోటలో ఘనంగా ముత్యాలమ్మ ఉత్సవాలు



**చంద్రగిరి,జూన్ 10 (వార్తాప్రభ):** చంద్రగిరి పట్టణంలోని రాయల వారి కోటలో వెలసి ఉన్న ముత్యాలమ్మ ఉత్సవాలు ధర్మకర్తలు చిన్నబ్బా ,మండలం లోకేష్, మండలం సుబ్రహ్మణ్యం, కుంచా గిరి బాబు ,బుద్దాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు ధర్మకర్త ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం వివిధ పుష్పాలతో సుందరంగా అమ్మవారిని అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం వీరికి ఆలయ పూజారి దుశ్శాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. పూజల అనంతరం కోటలోని ప్రజలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకొని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ధర్మకర్తలు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188